విజయ - చైత్రము - ఆంధ్రపత్రిక సంపుటము - 2 సంచిక - 10

491-493

శ్రీ

చింతామణి.

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨.] రాజమహేంద్రవరము: విజయసంవత్సర చైత్రమాసము. [సంచిక ౧౦.

నీతికథలు.

వేటగాఁడు, పావురము.

వేటకాఁడొకఁడు పిట్టవేటకయి యరణ్యమునకుఁబోయి యొకచెట్టుకొమ్మ మీఁద పావుర మొకటి కూరుచుండియుండఁగాఁ జూచి, దానిని చంపుటకయి గురి పెట్టి బాణము విడువఁబోవుచుండెను. అతఁడొందరలోవాఁడు క్రిందఁజూడక యొక క్రొమ్మపాము మీఁదఁబదముగ వేసినందున, ఆకృష్ణసర్పము వానికాలొడిసికరిచెను. అప్పుడు వాఁడు గురి తప్పిపోఁగా విల్లువిడిచి విషబాధచేత క్రిందఁబడి, తానొక సాధుజంతువు ప్రాణముఁగొనఁ దలఁచినందుకు శిక్షగా తనప్రాణమునకే భంగము వచ్చునదని విలపించుచు ప్రాణములు విడిచెను.

గీ॥ క్రూరులై యన్యులకును నిష్కారణముగఁ
బ్రాణహానిఁ జేయఁగ యత్నపడెడువారు
తీఱని విపత్తులను దామె తెచ్చుకొనుచు
దుఃఖపడుదు రావల నాత్మదోషమునకు.



తోడేలు, కొంగ.

తోడేలొకటి మేకను జంపి భక్షించుచుండఁగా దానియెముక యొకటి గొంతుకలో గ్రుచ్చుకొని బాధ కలిగింపఁజొచ్చెను అది యూడఁదీసికొన శక్తిలేక బాధపడుచు మొఱ్ఱిడు తోడేలు దారినిబోవువారినెల్లఁజూచి తనయాపదతొలఁగించినయెడల గొప్పయుపకారము చేసెదనని ఘోషించుచువచ్చెను. ఆమొఱ్ఱవిని జాలిపడి దగ్గఱకేఁబోయి గొప్పబహుమానము దొరకునన్న యాశ చేతకాకకొంగ తనమెడ తోడేలు గొంతుకలోదూర్చి యెముకనూడఁదీసె! తనకిచ్చెదనన్న బహుమానమిమ్మనియడిగెను. అప్పుడు తోడేలాకొంగనుజూచి "నీకు బుద్ధిలేకున్నది! నీవు నానోటిలో తలపెట్టినప్పుడు కసుక్కున కొఱుకక దయతలఁచి విడిచిపెట్టలేదా? నీకింతకంటె నేమియుపకారము కావలెను! నీవింకను తృప్తినొందక సిగ్గులేక బహుమానము కావలెననుచున్నావా? ఇఁక మాఱుమాటాడక దూరముగా తొలఁగిపో" అని సాగనంపెను.

గీ॥ అల్పజనులకు నుపకార మాచరింప
నపకృతి యొనర్పమియె గొప్పకృప తలంప;
పాములకుఁ బ్రేమతోడను బాలుపోయఁ
గలుగుఫలమెల్ల విషము వర్ధిలుటె కాదె?



తాబేలు, గరుడపక్షి.

తాబేలొకటిభూమిమీఁదనొకకొలనిలో చిరకాలము వాసముచేసి విసుగుచెంది, ఆకాశమున విహరించి యచ్చటివింతలను జూడవలెనన్న కోరికగలదయి కన్నకన్నవారినిబిలిచి తన్నెవ్వరయిన గగనమార్గమునఁ గొనిపోయి ప్రపంచమెల్లఁ జూపినయెడల భూమిలో నొకచోట ననర్ఘరత్నములతో నిండియున్న నిక్షేపమును జూపెదనని చెప్పఁజొచ్చెను. ఆవాగ్దానమును విని సంతోషించి యొక గరుడపక్షి యా కూర్మమును ఖేచరమార్గమునఁ ద్రిప్పి సమస్తమును జూపెదనని యొప్పుకొని, దానిని మేఘమండలమువఱకును గొనిపోయి చూపి నీవు చూపెదనన్న రత్ననిధి యెక్కడ

నున్నదని యడిగెను. అది రత్నములున్న స్థలమును జెప్పలేకనీళ్ళనములుచు నూరకుండఁగా గరుత్మంతుఁడు కూర్మము తన్ను మోసము చేసినదని గ్రహించి తనకాళ్ళ పట్టువిడిచి మేఘములలోనుండి దానినొకపర్వతముమీఁదఁ గూలవిడిచెను. ఆపాటు చేత కూర్మము సంధులుపగిలి చావఁగా, గరుడుఁడుదిగివచ్చి దానిమాంస మాప్యాయనముగా భక్షించి తనదారినిబోయెను.

సీ॥ చేతఁగాని వాగ్దానముల్ చేయరాదు;
చేసినేనియుఁ దప్పక చేటుమూడు.
వట్టియాశల నూరక పెట్టునేని,
తనకుఁబరులకుఁగూడ ఖేదంబుగలుగు.

కప్ప, నక్క.


ఒక కప్ప చెఱువులోనుండి పయికిదుమికి వచ్చిగట్టుమీఁదఁగూరుచుండి, చుట్టుపట్లనున్న మృగములతోఁ దానుఘనవైద్యుఁడననియు సమస్తరోగములనుకుదుర్పఁగలవననియు ఘోషించెను. బడబడలాడుచు పిడుగులవానవలెఁ గురిపించిన యాశబ్దాడంబరమున కాశ్చర్యపడి, ఆప్రసంగము యొక్క యర్థమేమియుఁ దమకు తెలియకపోయినను చుట్టుపట్ల జంతువులామండూకరాజుయొక్క పాండిత్యమును మెచ్చుకొని యాతనిప్రజ్ఞలకు సంతోషింపఁజొచ్చెను. ఇట్లుండఁగా నాగుంపులోనుండి యొకనక్క ముందుకువచ్చి తిరస్కారముతో "నీగింగురుగొంతుకయు నీచప్పిడిదౌడలును నీమేనిపొడలవ్యాధియు బాగుచేసికోలేని నీవితరుల వ్యాధులనెట్లు కుదుర్పనేర్తువు?" అనియడిగెను. ఆమాటలువిని మృగములన్నియు దూరముగా తొలఁగిపోయెను.

గీ॥ పరులలోపంబులను జక్కఁబఱుతుననెడు
వాఁడుతీర్చుకోవలె స్వలోపములఁ దొలుత;
తనదురోగంబునే మాన్పుకొనఁగలేని
వైద్యుఁ డొరుల రోగము లెట్లు బాగుచేయు?

జంతుస్వభావచరిత్రము. (౪౪౬-పుట శేషము.)

మనుష్యులకు మిక్కిలి యుపయుక్తమయినది గొల్లకుక్కయని యొకటికలదు. దీనినే మందకుక్కయనియు చెప్పుదురు. ఈజాతికుక్కలకు తెలివి విస్తారముగా నుండును. ఇవి గొప్పగొఱ్ఱెలమందలకు కావలిగానుండి మందనంతను యజమానుని యిష్టానుసారముగా నడుపుచుండును. ఈకుక్కలయొక్క తోడ్పాటు లేకపోయిన పక్షమున గొల్లవానికి గొప్పమందలను నడుపుట యసాధ్యముగానుండును. పూర్వ మొకసారి యొకగొఱ్ఱెలమంద యేకారణముచేతనో బెదరి మూడుపాయలుగా విడిపోయి యడవిలో నానాముఖముల చెదరిపోయెను. గొల్లవాఁడాగొఱ్ఱెలను గానక రాత్రిచీఁకటిలో నడవియంతయుఁ దిరిగి యెక్కడను వానిజాడ కనఁబడనందున నిరాశచేసికొని ప్రభాతసమయమున నింటికిపోఁబోవుచుండెను. వాఁడట్లుపోవుచు రాత్రిగొఱ్ఱెలు తప్పిపోయినతరువాత వెడలిపోయిన తనకుక్క దారిప్రక్కను కొన్ని గొఱ్ఱెలతో కనఁబడఁగా, అదితప్పిపోయిన మూడుభాగములలో నొకభాగమును కనిపెట్టినదనియెంచి దగ్గఱకుఁబోయి చూచునప్పటికి వానికత్యాశ్చర్యము కలుగునట్లుగా నొక్కటియు తక్కువకాకుండ తప్పిపోయిన యేడువందల గొఱ్ఱెలును కుక్కకు ముందొకపల్లములోనుండెను. ఆకుక్క యారాత్రి చీఁకటిలో వానినెట్లు వెదకినదో యన్నిటి నొక్కచోటికెట్లుచేర్చినదో దురూహ్యముగానున్నది. గొఱ్ఱెల మందలొకచోటినుండి యొకచోటికిఁ దీసికొనిపోయి యప్పగించుటకు మనుష్యుల సాహాయ్యమక్కఱలేక యీకుక్కలవశమునఁ బంపఁబడును. ఈకుక్కలు మిక్కిలి నేర్పుగలవయి తాముతోలుకొనిపోవు మందకు మఱియొకమంద యెదురుపడి గొఱ్ఱెలన్నియు కలిసిపోయినను విడఁదీసి తమమందలోని దొక్కటియు రెండవ మందలో చేరకుండఁదీసికొనిపోయి చేర్పవలసినస్థలమునందా మందనంతను జేర్చును.

ఎద్దుకుక్కయని మిక్కిలిపెద్దజాతిది కాకపోయినను బలిష్ఠమైనకుక్కయొకటి గలదు. ఈకుక్కతో సమానమయిన ధైర్యసాహసములుగలజంతువు కుక్కజాతిలో మాత్రమేకాక లోకములోని జంతుజాలములో నెల్లను వేఱేదియు లేదు. పూర్వ కాలమునందీకుక్కచేత వృషభములను బట్టించి వినోదించుచువచ్చుటచేత దీనికీపేరు కలిగినది. ఎద్దుమీఁది కీకుక్కనుసికొల్పినతోడనే యిది దానిముట్టెపట్టుకొని యావృషభ మెన్నివిధములఁ గొట్టుకొని పెనఁగులాడినను పట్టువిడిచిపెట్టక యుండును. ఇది యెద్దుమీఁదమాత్రమేకాక లోకములోని యెంతబలిష్ఠమయిన యేజంతువుమీఁద నుసికొల్పినను లేశమయిన వెనుకఁదీయక దానిమీఁదఁబడి పట్టుకొని హింసించును. ఎద్దుకుక్కయొక్కరూపమీక్రిందిపటమునందుఁ జూపఁబడియున్నది. దీనితలపెద్దదైగుండ్రముగానుండును; ముట్టెపొట్టిగానుండును; నుదురు రెండుకన్నులమధ్య నడఁగియుం



డును; చెవులు సగము వఱకు నిక్కఁబొడిచి యుండును; ఱొమ్ము లోఁతై విశాలముగా నుండును; కాళ్ళకంటె పుష్టి కలిగి దృఢముగా నుండును; మెడ మిక్కిలి బలిష్ఠమైనది. ఈ కుక్కకు వెనుకటి భాగమునకంటె ముందుభాగము దృఢతరమై యుండును. ఈ కుక్క యెంత ధైర్య సాహసములను బలమును గలదియైనను విశ్వాసహీనమైన దగుటచేత యజమానులు సహితము దీనియెడల జాగరూకులయి మెలఁగవలయును. అకస్మికముగా మీఁద కాలు వేసినను, ఒక దెబ్బ కొట్టినను, అట్టివానిని దన విరోధినిగా భావించి కఱచును. ఇది యొక్కమాఱు కాటు వేసిన పక్షమున దానిపట్టు వదల్చుకొనుట మిక్కిలి కష్టము.

ఈరీతిగానే గుండ్రని పెద్దతలయును ఒడుకముక్కునుగల మఱియొక పెద్ద కుక్కగలదు. దానిని కావలికుక్కయని కాని మొఱాసదమని కాని పిలువవచ్చును. ఇది మిక్కిలి బలముగల పెద్దజంతువయినను శాంతస్వభావముగలదయి తన బలమునంతను తనయజమానుని కాపాడుటయందుమాత్ర ముపయోగించును. ఈ కుక్క బలహీనమయిన జంతువేదియైనను తన్నెదిరించి కోపము తెప్పించినను దానిని గాయపఱుపక తిరస్కార బుద్ధితో నుపేక్షించి యూరకుండి, ఒకవేళ దానిని శిక్షింపవలసివచ్చినను దానికి బుద్ధివచ్చుటకు చాలినంతకంటె నెక్కువ దండనము చేయకుండును. ఇది యెంత సాధువుగాఁ గానఁబడినను బలిష్ఠమయిన పెద్దజంతువగుటచేత యజమానునిసొత్తునుగాని ప్రాణమునుగాని కాపాడవలసివచ్చినప్పు డసమాన ధైర్యమును గనఁబఱిచి శత్రువుపాలిటి కకాలమృత్యువగును. కాఁబట్టి యెంతబలిష్ఠమయిన జంతువును దీనితోఁ బోరాడుటకు సాహసింపదు. ఈ గుణములనుబట్టి ఈ కుక్కను కావలికుక్కగా నుపయోగింతురు. దీనిది గంభీరమయిన పెద్ద గొంతుకయగుటచేత దీనిస్వరూపమును జూచినను కంఠస్వరమును విన్నను దొంగలు భయపడి పాఱిపోదురు. ఈజాతిలోని పెద్దకుక్క దాదాపుగా మూఁడడుగుల యెత్తుండును. సామాన్యముగా నీజాతికుక్కలన్నియు రెండడుగులకంటె నెక్కువ యెత్తుగా నేయుం



డును. ఈ కావలికుక్క యొక్క యాకారము ప్రక్కనున్న పటమువలనఁ దెలియవచ్చును.

ఈ చెప్పఁబడినవిగాక పెక్కు జాతుల కుక్కలు పెక్కు పనులకుపయోగించును. కొన్ని వేటాడినవల సినమృగమును గాని పక్షిని గాని వేటకానికి చూపుట కుపయోగించును. ఈ జాతి కుక్క యరణ్యములో పరుగెత్తి వేటాడఁదగిన జంతువు కనఁబడఁగానే కాలు చేయి కదలుపక తోక యెత్తిపెట్టుకొని వేటకాఁడు చూచి యా జంతువును గొట్టువఱకును చిత్రప్రతిమవలె నిలువఁబడును. ఈ కుక్కను చూపుడుకుక్క యని చెప్పెదరు. కొన్ని కుక్కలు వేటాడినజంతువులను డొంకలలోనుండియు నీటినుండియుఁ దీసికొని వచ్చుట కుపయోగించును. కొన్ని చిన్న జాతికుక్కలు దొంగలు మొదలైనవారిని తలుపు లేక పోయినను బిగ్గఱగా మొఱిగి యజమానులను లేపును. ఈ విధముయిన కుక్కలలో నీ ప్రక్క పటమునందుఁ జూపఁబడిన బొచ్చుకుక్క జాతి యొకటి. ఈ చిన్నకుక్క యెలుకలను పందికొక్కులను పట్టుకొనుటకు పనికివచ్చును. కొన్ని కుక్కలు మిక్కిలి చిన్నవయి ముద్దుచేత నాడిలోఁ బెట్టుకొని వినోదించుట కుపయోగపడుటచేత నవి యొడికుక్కలనఁబడును. కుక్క మనుష్యునియెడఁ బరమ విశ్వాసముగల మహోపయుక్తమయిన జంతువయినను హిందూ దేశమునందిది



యనాదరము చేయఁబడుచున్నది. కుక్కలయొక్క తెలివిని విశ్వాసమును దెలిపెడు కథలరెంటి నిందుదాహరించుచున్నాను—

౧ —సీమయందొకదొరగారు తనమిత్రునితో దేహపరిశ్రమార్థ మూరిబయల నడుచుచు వెంటవచ్చుచున్న కుక్కనుజూచి యిది యెంతదూరమున విడిచి పెట్టిన వస్తువునైనను చెప్పినపక్షమున తిరిగిపోయి తీసికొనివచ్చి యిచ్చునని చెప్పెను. ఆసంగతిని పరీక్షింపవలెనని యప్పుడే వారొకరూపాయకు గుఱుతుపెట్టి కుక్కకు చూపి దానిని మార్గము ప్రక్కనుపడవేసి దానిమీద పెద్దచాపరాతిని వేసి, క్రోసెడు దూరము నడిచిన తరువాత వెనుకకుపోయి యారూపాయను దీసికొనిరమ్మని యజమానుఁడు దానికాజ్ఞ యిచ్చెను. ఆకుక్క వెనుకకుపోయినతరువాత మిత్రులిద్దఱును మఱియొకదారినిపోయి యిల్లుచేరిరిగాని యెంతసేపు వేచియున్నను కుక్కమాత్రము వారింటికిరాక రాత్రిపరున్నతరువాత తెల్లవారుజామున నొకచొక్కాను నోటకఱచుకొని కుక్కయింటికివచ్చెను. ఆచొక్కాజేబులో వారుగుఱుతుపెట్టినరూపాయయు గడియారమొకటియు మఱికొన్నవస్తువులునుండెను. ఇదియెక్కడిదని వారలుతీసి విచారింపఁగా, కుక్క రూపాయయున్న స్థలమునకుపోయి యెత్తలేక చుట్టును తిరుగుచు రాయికదల్చుటకు ప్రయత్నము చేయుచుండఁగా నాదారిని గుఱ్ఱముల నెక్కిపోవుచున్నవారిలో నొకఁడుదిగి రాయి యెత్తిచూచి దానిక్రిందనున్నరూపాయను తీసి కుక్క దానివిషయమయియే ప్రయత్నముచేయుచున్నదని తెలియక జేబులో వేసికొని కొన్నికోసుల దూరములోనున్న తనయూరికిపోయినట్లును, కుక్కవారిని కనిపెట్టుకొనియుండినట్లును, వారు రాత్రి భోజన మయినతరువాత చొక్కాను మఱుపుక్రిందవేసి చల్లగాలికి తలుపులుతీసికొని పరుండినిద్రపోయినపిమ్మట కుక్క చొక్కాను నోటకఱచుకొని గోడదూకి పాఱిపోయినట్టును, తెలియవచ్చినది.

౨.—ఒకఁడు కొంతకాల మొకకుక్కనుపెంచి తరువాత దానినితనమిత్రున కిచ్చివేసెను. నాలుగైదు వత్సరములైనతరువాత మొదటియజమానుఁడొకనాఁడొక యడవిమార్గమునఁబోవుచుండఁగా కుక్క యెదురుపడి యానవాలుపట్టి తోక యాడించి తనసంతోషమును గనఁబఱచెను. ఇంతలో నతనిమిత్రుఁడైన క్రొత్త యజమానుఁడును వచ్చెను. వారిద్దఱును కొంతసేపుమాటాడి విడిపోయిన తరువాత కుక్క క్రొత్తయజమానుని వెంటఁబోయెను. పాతయజమానుఁడు కొంతదూరము నడిచినతరువాతగడియసేపటిలో కుక్క మరలవచ్చి యాతనికద్భుతము కలుగఁజేసెను. అతఁడు కుక్క తనయజమానునివిడిచి యేలవచ్చెనాయని యాలోచించుచుండఁగా, పొదలోనుండి దుడ్డుకఱ్ఱలు చేతఁబుచ్చుకొని యిద్దఱుదొంగ లాతనివంక వచ్చిరి. అప్పుడాకుక్క యరణ్యము ప్రతిధ్వనియిచ్చునట్లుగా మొఱుగుచు వారివంక పరుగెత్తఁగా వారిద్దఱును పాఱిపోయిరి. తన పాతయజమానుఁ డడవిదాటి మంచి మార్గమునఁబ్రవేశింపఁగానే యతనినివిడిచికుక్క క్రొత్తయజమానునివద్దకు పోయెను.

 [సశేషము.] కం - వీరేశలింగము.

ప్రభావతీప్రద్యుమ్నము, పంచమాశ్వాసము. (౪౧౦-పుట శేషము.)

తొల్లి ద్విజసంతతి హితార్థులై సురభిప్రార్థింప నిలింపవిభుం డమృతంబిడుట ప్రత్యక్షంబు సేయ్యనో యనునట్లుగా దట్టంబగుచు శాద్వలప్రదేశంబులం బ్రకాశించు ముక్తాఫల స్థూలప్రాలేయ బిందుబృందంబు పశ్చిమరాత్రి గోచరప్రచార్యమాణ పశువిసరంబులచేతఁ గసవుతోఁ గూడ గ్రసింపం బడుచునుండ గగన ముకుర పరిదృశ్యమాన తదీయప్రతిబింబ విభ్రమ దృఢీకార పారీణంబులై తారకంబులు క్రమంబునం బలుచగాఁ దోఁచెఁ బ్రాబోధికంబులైన భూపాళ దేవగాంధారిప్రముఖ రాగాభోగ సౌగంధ్యబంధుర గాంధర్వనాద మేదుర మృదువాద్య విశేషఘోషిత సూతమాగధాదిక్రియమాణ స్తుతిపాఠరవంబులు ప్రభుద్వారంబులఁ దోరంబులై సొంపుమీఱె నపరరాత్ర స్వాధ్యాయాధ్యయన శబ్దస్థానంబులనైన యాదేశంబులుం బోలె నిర్భరక్షీరభార ఖిద్యమాన పీనాపీన స్మార్యమాణతర్ణకోపసరణ రణరణక సంభ్రమ సముదిత సముద్భానధైనుక గంభీరహంభారవంబులు విజృంభించెఁ జంద్రాస్తమయ సంభవక్లేశ భవపరి ఘూర్ణార్ణవధ్వానంబు పెక్కువను వెక్కిరించినట్లు మిక్కిలి నక్కజపు బాహుళ్యంబు నెరపు మహాసందోహ దోహనిస్స్వన సాహచర్య సమధిక దధిమథన విధివిహిత ఘుమఘుమ ఘోషంబులు ఘోషంబులందు గండూషితదిక్కంబులగుచుఁ బిక్కటిల్లెనప్పుడు. ౫౬.

సీ॥ మునువిలాసంబైన దినపాదపము మొదల్ పగులఁజిగిర్చిన చిగురనంగ
గతనిద్రశక్రేభ కర్ణతాళానిలేరితకుంభ సిందూరరేణువనఁగ
ధ్వాంతజాలముమీఁద దండెత్తు భానుమంతుని వెలిగొల్లెనతోఁపనంగ
మార్తాండ పథరోధి మందేహబలపతోద్ధుతపూర్వనగ ధాతుధూళియనఁగ
వనజరంగస్థలిని నాట్యమునకువచ్చు। సిరికిఁబట్టిన కెంబట్టు తెరయనంగఁ
బ్రాగ్దిశాలిప్త ఘుసృణాంగరాగమనఁగ। మెఱసె నరుణోదయపుదీప్తి మింటికెలన.

చ॥ అనుదిత సూర్యహేమములగు యజ్వలప్రజ్వల దగ్నిదీప్తలో
ద్గ నమరుసోమిత్మలమిథః కపణోల్లసిత స్తనంబులన్
దనరుచు గేలిఁ జేసెఁ గడుదత్సమయాత్త పరస్పరోపగూ
హన రసరంగదంగక రథాంగపతంగ తతారుణద్యుతిన్. ౫౭.

ఉ॥ ఏఁగలలోన నొండెఱుఁగ నేదె విభు దవ్వు సందియంబు నా
పైఁ గలదేని చూడుమని ప్రాగ్దిశ గౌతమదారజారునిన్
జాఁగడ నమ్మఁ జేయుటకుఁ బ్రాఁగఁగ నెత్తెనునట్టి రొట్టిగాఁ
గాఁగిన మద్దుచండ మెసఁగంగను పట్టె నినుండునన్నతిన్. ౫౮.

వ॥ అప్పుడు. ౬౦.

సీ॥ బిగువుఁ గౌఁగిళ్ళచేఁ బ్రియుబాహుపురులొత్తి కుమ్మెలువోయిన కుచతటములు
వరుమేన నాఁటి యసిపోవఁగఁ జిట్లినట్టి గంధపుఁ బేట్లతో నొప్పు నఖపదములు
రమణుకుండల కీలకముల రేఖలు మాయకలరుచున్న కపోలఫలకములును
ప్రాణేశదశనకోరక శిఖాసంసర్గమునఁ గందినట్టి కెమ్మోవిసిరులు
నిలువుటద్దాలచేరువ నిలిచినిలిచి। పలుమఱుఁ జూచుకొనుచు నాభాగ్యసరణిఁ
జేయఁజాలక తఱసె దైతేయకన్య। ప్రాతరుచితాంగ సంస్క్రియాపరత లేక. ౬౧

వ॥ అంత నచ్చటికి శుచిముఖీ రాగవల్లరు లరుగుదెంచి యావంచలాక్షియున్న చెల్వు
దవ్వుదవ్వుల నవలోకించి నవ్వుచు. ౬౨.

ఉ॥ పుక్కిటి తమ్మలంబుమియఁ బ్రొద్దునుగానదొ కదమ్మ నేఁడు మా
యక్కకు నిప్పుడిట్లిటఁ బ్రియంబునఁ జూడఁగఁ గల్గెఁ జాలు మా
కెక్కుడి కేఁగుదెంచుట నభీష్టరతి వ్యసనివాళ్ళ వాడునే
చక్కని రూపము న్నిడురచాలని కన్నులఁ జిట్లుగంధముల్. ౬౩.

వ॥ అనుచు డగ్గఱ నేతెంచి॥ ౬౪॥

సీ॥ జలుగరసేయక పసపునలిపించుకొనక మొగంబు మజ్జనము లేక
పరిశుద్ధవస్త్రంబు ధరియింపక కచంబు లొగిఁ జిక్కువుచ్చి క్రొత్తగముడువక
ప్రత్యగ్రతిలక ధారణ మొనర్పక నవీనముగఁ గాటుక లోచనముల నిడక
తగునట్టి సొమ్ములు దాల్పక దినముఖ నియమపుణ్యంబు లెవ్వియుఁ జలుపక
నీవు తెడయుట చోద్యమో నీరజాక్షి। ఘనముగాఁ బోలు శ్రమమట్లుగాక రతుల
చిన్నెలింపునఁ జూచుకొంచున్నదాన। పేమొ విఘ్నమైవచ్చితి మెలుఁగ కేము. ౬౫

వ॥ అని పరిహాసగర్భంబుగాఁ బలుకుచు లజ్జాకోప భూషితంబులయిన యామోహా
రత్నంబు చేతియుదర ప్రేంతలు తమకు నూతనోత్సవంబు లగుచుఁ గౌతుకంబొన
రింపుచుండఁ బ్రవర్తిల్లుచున్నంతఁ జంద్రవతీగుణవతు లటమున్న నిజవల్లభ
సమాగమంబునకు నుపాయంబుగావక శుచిముఖితోడి విచారంబు గోరుచు నుం
డుటం జేసి యమ్మరాళిఁ దమనిలయంబున కెలయించుకొని పోవుటకు నుద్యో
గించి ప్రభావతీ దర్శనమిషంబున. ౬౬.

క॥ లలితప్రియసంభోగా। కలచేష్టము చక్కదిద్దుకొన నైజలేమిం
గళవళపడుచుఁ బ్రభావతి। యలుగ నతర్క్యగతి వచ్చి రచటి కిరువురున్. ౬౭.

సీ॥ ఈ తెఱంగున వచ్చి యాతరుణీమణి చందంబునకుఁ గొంత సందియంబు
మదిలోనఁ గంపళింపఁగఁ గ్రమంబున విమర్శించి తదాకారచేష్టితముల

కతమునఁ బురుషసంగతికల్మిఁ బదిలంబుగా నిశ్చయించి యుక్త్యంతమీఁద
భావసంసూచన పాండిత్యగంధి విలోల కటాక్షావలోకనముల
కలిమి మొలకనగవు తళుకుతోఁ బలుకులు। నగుచు నాకరొకళ్ళ మొగము చూచి
యంతఁగనినయర్థ మాపలేకిట్లని। పలికి రాసభవిన జలజముఖులు. ౧౮.

ఉ॥ ఎంతయు మేనవింత పసలేర్పడుచున్నవి యప్పగంటె య
త్యంతము నిద్రచాలమియు నఘులు తెల్పెడు రాత్రి యెద్దియో
కొంత విశేషమబ్బినది కోమలికి న్మనుబోఁట్లకుం గడుఁ
సంతసమే కదా తనదు జవ్వన మెవ్వల నన్వలించినన్. ౧౯.

వ॥ అని మర్మంబు దాఁకనాడుచు నాక్రీడావతి మొగంబుఁ జూచి. ౨౦.

క॥ ఏమైన నయ్యెనిఁక నేలా మీలితిన పనికి నిట్టియంతిపురములో
నామొద్దరాల రేగతి। నీతుహీను గడించుకొంటి విదితముఁగుకరుణ్. ౨౧.

సీ॥ అనియుల్లసము దోఁప నాడుమాటలకు వెల్వెలఁబాఱుచును దైత్యవిభుతనూజ
కలఁగిర హాస్యభంగ భయంబుచేతఁ బ్రత్యుత్తరంబీమియుఁ దోఁపకునికి
నిట్టట్టు గ్రుక్కుచున్నట్టి లాగరసి యాయతివకుఁ దనచెలియంద్రగుట్టు
బయలుసేయకయున్నఁ బాయ దీవెడఁగుఁబాటనియు వారికెనిది యభిమతార్థ
సిద్ధిహేతువనియుఁ జిత్తంబులోపల। నీతిసరణిఁ బరిగణించి చూచి
యాసునాభసుతల కంచపడంతి యిట్లని యనుచితసణితి యతిశయిల్ల. ౨౨.

క॥ ఇదియెంత పేర్చెదరు మీ। చదివినయాకున నైతానుఁ జదివినయదిమా
సుదతియు మొదలఁ బలికెన్। దదభీష్టము పెద్దపిన్న తనముల వరుసన్. ౨౩.

వ॥ అనుటయుఁ దెలివొందిన మొగంబుతోఁ బ్రభావతి యావిహంగింజూచి. ౨౪.

క॥ ఎట్టెట్టూ మనువీరల। గుట్టుమ నీపోఁగునకుఁ దగుల్పడినదియే
యెట్టుండె నట్టె చెప్పుము। గట్టిగ నాపుడు మరాళకామిని నగుచున్. ౨౫.

వ॥ తను నధికభయలజ్జా సమాకులచిత్తలగుచుం గనుసన్నల వారించుచున్న చంద్రవతీ
గుణవతులవంకం గనుంగొని చెప్పం గొంచించుటయు నక్తంచర రాజనందనయుం
దనమీఁద నానవిడుచు నడిగినం బలుఁగుపడంతి తదనుజల విలోకించి. ౨౬.

ఆ॥ మీరలూరకుండ రీరు బివ్వఁగఁ జేను। వమ్మనను టనిన రె వనితలార
యానపెట్టియడుగ మానరాదిఁకఁ జెప్పు। వలసె మీరహాస్యవర్తనములు. ౨౭.

వ॥ అనిపలికి ప్రభావతితోడం బ్రద్యుమ్న శేఖాహరణం బొనర్చిన చిలుక సుద్దులు
మొదలుకొని వారి ప్రయత్నంబు సకలంబునుం జెప్పిన నవ్వుచు నాపుణ్యఁబోఁడి
క్రీడావనతవదనయైన యమ్ముద్దియల నీక్షించి. ౨౮.

క॥ మునిముచ్చులార మీచే। సినపని యెట్టుగట్టిపెట్టి చేకొనిరేలా
ననుఁదఱిమితి రిఁకఁ గానే మియు। ననకుఁడు నాతోడి దొంగలైతిరి మీరున్॥ ౭౯.

వ॥ అనిన నాయింతికి శకుంతకాంత లిట్లనిరి. ౮౦.

సీ॥ లలన యెంతటివారుగా వలయునెందు। నైన నీతోడివారుగా నంతకెపుడు
ప్రియునితోఁ జెప్పి నీవు రప్పించకున్న। మీరలకు నెక్కడిది నిజవిభులరాక. ౮౧.

ఉ॥ ఎల్లియు నేఁడునీకు హృదయేశ్వరు నద్దియుఁబల్క సిగ్గుచే।
నల్లముగొల్పదేని వికచోత్పలలోచన యేననేఁడునీ
వల్లభుతోడఁ జెప్పెద నవశ్యము నీచెలియుండ్ర కోర్కి సం
ధిల్లెడునట్లుగాఁగ భవదీయ యోగ మహత్త్వ శక్తిచేన్. ౮౨.

వ॥ అని తన్నయన చేష్టా విశేషంబున నంగీకారంబు వడసినదియై సునాభతనయల నభినందించి యీప్రభావతికింబతియైనవాఁ డతిలోకమహిమ మహనీయుండైన యొక్క దివ్యపురుషుండు గావునఁ దదనుగ్రహంబునం దక్కఁ దక్కిన యుపాయంబుల నీయంతఃపురంబు మీవరులకుం జేరనలవిగాదని తలపోసి యిట్టిదితి నిశ్చయించి పలికెదనని పలికి యిట్లనియె. ౮౩.

క॥ మది తహతహ విడిచి యిఁకన్। ముదమున సతులార కొంగుముడి వేసికొనం
డిదె నేఁటిమాపటికిఁ గూర్చెద వాలాయముగ నేను ప్రియులను మిమ్మున్. ౮౪.

క॥ అని హాసమృదుస్మిత శోభనలజ్జానతవదన పద్మంబులతోఁ
గనుపట్టు వారినిండ్లకు। ననిపించె నిశాచరేశ్వరాత్మజ చేతన్. ౮౫.

వ॥ ఇవ్విధంబున నవ్వధూమణుల నమ్మించినదియై యంచబోటి నాఁటిరాత్రి యాదవుల విడిదికిం బోయి యేకాంతంబునఁ బ్రద్యుమ్నగదసాంబుల ముఖ్వరం గూర్చి.

క॥ సాకల్యంబున మీప్ర। త్యేకపుఁ బనులైనఁగాని యెద్దియు నాకున్
దైకార్యము దెలియదు నా। కాకస్వామికిని జెప్పి యనుపుట కనుదున్. ౮౬.

ఉ॥ అందఱకుం దలా యొకటి స్వార్థము గల్గుట దోఁపఁ బల్క సం
క్రందన కార్యవర్తనము గాకయు నాకును బోలెనెవ్వియే
నిందునిజార్థము ల్కడమ యుద్ధతకుం గలచే మొఱుంచు నా
త్మం దలపోఁతపూనిరి సమంబుగ నప్పుడు వారు ముగ్వురున్. ౮౮.

వ॥ శుచిముఖియు వారిభావంబు భావించి. ౮౯.

క॥ మీమీ ప్రత్యేకార్థము। లేమియు నొకరొకరెఱుంగ రేమి వినుండం
చామువురకు మువ్వురకుఁగల। ప్రేమవతుల తెలియఁగ వారిప్రేమలుఁ దెలిపెన్. ౯౦.

వ॥ తెలిపి ప్రద్యుమ్నుం జూచి. ౯౧.

క॥ నీవా కోఁడవు మాయావివి। గావునఁ బ్రియపొందుఁ గంటి గాని యితరుల
త్కార్య విలబ్ధుల నున్నా। రిష్టావాప్తికిఁ ద్రోవఁ గాన కాత్మలలోనన్. ౯౨.

వ॥ కావున వీరల యభిమతసిద్ధియు భవదధీనంబు యుండుటకుఁ దగిన యుపాయం
బూహింపు మనిరి యప్పు డా మువ్వురుం బరస్పర రహస్యకార్య ప్రకటనంబు నను
నవ్వుచు సుహృద్భావ సుభగంభావుక నర్మసంవర్తిత వచనంబులతో నొండొరు
మొగంబులు గనుంగొనుచు. ౯౩.

క॥ నీవచ్చు టిఁబిగని యహా। రా వాసవ కార్యపరత యనుచుఁ టీ గటా
నీవే తెలిఁ గేయన మతి। నీవా యనఁ నీవా యనఁగ నిగిడెన్నగవుల్. ౯౪.

వ॥ అంతఁ బ్రద్యుమ్నుండు శుచిముఖంజూచి నీవు సునాభతనయల కడకుం జని తమ
హృదయేశ్వరు లిచట వచ్చెదరని యూఱడింపుమని పనిచి తానును గదసాంబుల
కిష్టసిద్ధి యగునట్లుగ నాత్మకల్పిత భూవివర ద్వారంబున దానవేశ్వర కన్యాంతః
పుర ప్రవేశంబు గలిగించి నిజాంగనం గూడి రమియించుచుండె నప్పుడు. ౯౫.

సీ॥ ఆననాంభోజ వ్యాపావర్తనాముహు రిచ్ఛిన్నతాధర పాన విలసనంబుఁ
గరకృతాంతర్ధి భంగురిత కపోలచుంబన రణరణక సంభ్రమభరంబుఁ
బ్రసభాపహృతకుచ ప్రావరణాంశుక స్థానాభిషిక్త దోస్స్వస్తికంబు
సమపోఢ జఘనవస్త్ర ప్రయోజన సమాధిష్ఠోరు యుగమిథో వేష్టనంబు
నగుచుఁ దనసిగ్గు జెక్కువ యవిరతంబుఁ। గరకరి యొనర్పరాయిడిఁ గరము గొఱలు
నతను రాగ వేగంబున నతిశయిల్లు। రమణు రతి నొప్పె నాకొన్ని రాత్రులుబలు. ౯౬.

వ॥ అంత. ౯౭.

ఉ॥ సిబ్బితిమాని సోఁకినిశఁ జిత్తములో వలి కాంతుఁ డీఱఁ జన్
గుబ్బల నొత్తి రేయి మునుగ్రుచ్చి కవుంగిటఁ జేర్చి దస్వభుం
గొబ్బునఁ బట్టి దంతశిఖ నొక్కెడ మోవియునంటఁ గోరునా
గుఱ్ఱుత రేఁపు లెల్లఁ దలఁగొండు నిరంకుశ లజ్జఁ బెంపునన్. ౯౮.

క॥ యావపుఁ దంతట రతులవి। భేదములు గ్రమక్రమాభ్యుపేతములుగ నా
సైదలికిఁ గఱపి చిత్రా। పాది సురతరాజ్యమునకుఁ బట్టముగట్టెన్. ౯౯.

వ॥ అంత. ౧౦౦.

క॥ ఏవిధిఁ బరిపేఁడిన నంబుం। భావాదిని లజ్జఁ దొట్రుపడుఁ గాని తుదన్
యౌవనవుం జెందఱిగొని। భావజుసేవ మెత్తి యతివ ప్రౌఢిమ నెరపెన్. ౧౦౧.

ఉ॥ ఆచనుద్రేగు నట్టిజఘనాతిభరంబు విరోధిగాక తో
డై చపలాక్షికిం బొసఁగె నప్పుసముద్గమ వేగ మున్నదై

ఖేచరచక్రసామ్య ధృతికిం దగనొక్కటి మీఁదికిం దివన్
భూచరచక్రసామ్యమును బొందెఁ దదన్యము క్రిందికిం జొప్పుచున్. ౧౦౨.

వ॥ తదనంతరంబు. ౧౦౩.

సీ॥ గుబ్బపాలిండ్లు గన్గొను వేడుకనుమించు గాఢపరీరంభ కౌతుకంబు
గాఢపరీరంభ కౌతుకంబును మించు జఘనలోలుపహస్త చాపలంబు
జఘనలోలుపహస్త చాపలంబును మించుఁ దిలకమంటిన కురుల్దిద్దు తమియుఁ
దిలకమంటిన కురుల్దిద్దు తమినిమించు వాతెఱచవులాను వలపు పెంపు
వాతెఱచవులాను వలపు పెంపునుమించు। రతులరహియు రతులరహినిమించు
నఖరరదనము విఘటితాన్యోన్యముగఁ దత్తరిలుచుఁ జతిరమించెఁ జెలువఁగూడి.

వ॥ ఇత్తెఱంగున నమ్మత్తకాశిని హృదయేశు చిత్తంబు రంజిల్ల నుల్లసిల్లెఁ జంద్రవతీ
గుణవతులుం బతులచేత నతులానురాగపూర్వక నివర్తిత గాంధర్వవివాహ లగు
చుం గ్రమప్రవర్ధమాన నానారతి ప్రాగల్భ్య నిర్భరంబులగు విహారంబుల నతిశ
యిల్లి రివ్విధంబున. ౧౦౫.

సీ॥ అవియత్నరుద్ధ ఛ్ఛాశ్లేష చుంబన కుచపీడనాద్యమై కొన్నినాళ్ళు
మందమంద క్రియమాణ నానాప్రాతికూల్యాభిరామమై కొన్నినాళ్ళు
కృతకప్రమాదానుమత సముల్లసద సంకుచితక్రియాకమై కొన్నినాళ్ళు
విరళత్రపా తిరస్కారిణీ పరిస్ఫుర త్కౌతుకసంరంభమై కొన్నినాళ్ళు
ప్రకటముఖరిత మేఖలారణితగుణిత। మణితఘంటారవాఘోష్యమాణమన్మ
కుసుమసాయ కౌద్ధత్యమై కొన్నినాళ్ళు। రతిజరగఁజల్పి రతిపలు పతులసేవ.

వ॥ అందు నొక్కనాఁడు. ౧౦౭.

మ॥ ప్రద్యుమ్నుండు ప్రభావతీ రతివిహారప్రౌఢి సారస్యసం
పస్యుక్తిన్ గడుఁజొక్కి చొక్కి రతిమత్ప్రీణమానీకనం
చదృత్ప్రేమ సమృద్ధిఁ బల్కెనది యాదోపాలలామన్ శ్రవ
స్సద్యఃపాత నిశాతశూలసమమై చాలంగ నొంచెన్ వెసన్. ౧౦౮.

క॥ ధాత్రిఁజితార్జిత తాదృక్చిత్రమిథఃప్రేమ నల్లసిలుచో జెరుకే
మాత్రము లేకనసిన ప్రియు। గోత్రస్ఖాలిత్యమొర్వఁ గోమలివశమే. ౧౦౯.

ఉ॥ ఏమని చెప్పనవ్వ డసురేంద్రసుత న్సకలాంగసంపదు
ద్దామరతోత్సవానుపమ తత్ప్రియమత్తుణ సంభవత్సుఖ
శ్రీమయ మూర్ఛఁ జెందుడఁగఁ జేసెను దుఃఖపు మూర్ఛయై కడున్
భామలకట్టిచో సవతినామము మారణమంత్రమౌఁ జుమీ. ౧౧౦.

గీ॥ ఆప్రభావతి కాంతసేవవ్యథమున
మానదుఃఖనిశ్శ్వసితమైనమెకుక
నుస్సురనుచును వేఁడినిట్టూర్పు నిగుడ
వగలఁబొగులుచుఁ బొరలె మార్గ్గమగాఁగ. ౧౧౧.

సీ॥ అరిగెనే యాగ్యాంతరమునకు నంత లేచి। యునివరో యిది యేమి నాయందుఁ దప్పు
గలిగెనో యంచుఁ దోఁచ దెంగదఁగుబిసుకి। నట్లు రాకుండ ఘనమైన యూనవెట్టు.

క॥ ప్రద్యుమ్నుఁ డంతటను దను। సుదీర్ఘగమదక్కి యుస్సురుస్సురనుచు నా
హృద్యతరాంగి వియోగము। సద్యఃపరితాపమొసఁగ సందేహమునన్. ౧౧౩.

వ॥ తనకుఁ గొంతసమీపంబున నొక్కపర్యంకంబున నవ్వలిమొగంబుగా శయనించి యున్న యాప్రభావతికిఁ గర్ణగోచరం బయ్యెడుపాటి పరిమితస్వరంబున నిట్లనియె. ౧౧౪.

ఉ॥ తామరసాక్షి నావలనఁ దప్పేమి యొక్కటియైనఁ గంటివో
నామది తాల్మిచూడఁగ మనంబునఁ గోరితె యల్గి కూడిన
ప్రేమలువింత యింపు సవరించుచుఁ టుంచుచు నా యల్క చొప్పుగా
కేమియునన్నిమిత్త మొకయించుక కల్గినా లేచిపోవఁగన్. ౧౧౫.

క॥ అనుటయు ఘనదుఃఖవశం। బున నాకయుత్తరమునీక పొలఁతుక నిట్టూ
ర్పు నిగుడ్చి యూరకుండిన। దనుజారి సుతుండు ప్రచలితంబగు మదితోన్.

శా॥ నాయందేయది తప్పదోఁచినది యో నారీమణీ నీకు దుః
ఖాయత్తత్వము చూడ నిక్కమిది మత్ప్రాణంబు నీ వెంటనుం
జేయన్ న్యస్తమె తప్పనీకునిది నీచిత్తంబురాఁ జెల్వకో
డాయన్ వచ్చెద నాకు రా మురలపెట్టం గాఁ దగున్ సత్కృపన్. ౧౧౬.

వ॥ అట్లుంగాచేని. ౧౧౭.

గీ॥ వనిత యిటువచ్చినపు నీవలయు సోదె। గానుకను దప్పున్న మతి నాకుఁ జెనఁగఁ జోటు
గలదె నీమొలనూలునఁ గట్టువడుదు। బూనుకొను నీవు మెడఁ జెట్టుపోగదవంద.

క॥ నావుడును గంతకద్గది। కావిక్రియ యడఁచుకొంచు ఘనయత్నతవ
స్థావలియేర్పడఁ బలికెఁ బ్రభావతి చెవిరొగ్గి తనదుపతి యాలింపన్. ౧౨౦.

చ॥ అనఘుఁడ నిన్నుసోదెగొను నంతటి దాననె యేను దప్పు లే
దును దలపోయ నీవలన దోసమె యాత్మను బాయకున్న వా
రిని బలుకొక్క మా అనుసరించుట మేనదివించు నేఁ దొఁఅం
గని మెను దప్పునాయదియకాక పదింబది గాఁగ నెంచినన్. ౧౨౧.

ఉ॥ అట్టిమదీయమైన వపురాశ్రయలోభ మహాపరాధమే
గట్టిగ లేదివమ్మటకుఁ గారణమైనది నాకు దోసముల్
గట్టెను నీవ్వుపాపటు వికారముఁ జూడఁగఁ జేసి యిప్పుడున్
దిట్టును రట్టు సర్వమగు దీనికి నిన్ననఁ జెల్ల దేమియున్. ౧౨౨.

సీ॥ దూఱఁదగునిన్ను నాకటికిఁ దొంటియట్లు। కల్లకూరిమి నెరపువాక్యములనన్న
సిప్పుడును బయలేఁదించె దివియకాదె। కుటిలత డిపాఁతఁ గుత్తుకగోయుటనఁగ.

ఉ॥ పట్టిప్రియోక్తిలేమిఁ దగవామిమబోట్ల రపజ్ఞ కాత్మ ను
న్నట్టిదకాక యిప్పుడిది యట్టిదరైనను నీకు మోహపుం
బట్టువుదేవిరైన రతిభ్రాంతిన పల్కెదవేమొ నాథయే
గట్టిగ నారతిప్రమదఁగాను బ్రభావతియంద్రుడునన్నిలన్. ౧౨౪.

క॥ అని మానదుఃఖ ముద్దీపనమొందఁగ నవ్వభూతి ప్రక్కటిగయ నే
డ్చెను వెక్కి వెక్కి లోలో।నని యకటా యిదియు జీవనమె నాకనుచున్. ౧౨౫.

క॥ నాయకుఁడును దానును ర।తీయని తద్రతులసంగతిన పల్కినవ
ల్కాయింతికిఁ గోపమురాఁ। జేయుట తద్వచనరీతిచేఁ గని నగుచున్. ౧౨౬.

క॥ రమణీయుండాఁకను దెలి।యమ నీయల్కకు నిమిత్తమదియే భవదు
త్తమరతి నేఁగరఁగుచు మె।చ్చుచురఁగనట్లంటిఁ దానినదితప్పగునే. ౧౨౭.

క॥ అనుటయు భవదుత్తమరతి। యనుపలు కొక్కటియె యాత్మనంటె పతికి నా
థుని పలుకులలో రతి యా।సున వృథవాసితమితరముఁ గోరనీమదిన్. ౧౨౮.

క॥ ఉవిదయు భవదుత్తమరతి। భవదుత్తమ రతి యటంచుఁ బతిపలుకీర్ష్యా
వివశతఁ బలుమఱుఁ దడవుచు। నవివేకంబునఁ దదర్థమరయుచుఁ దనలోన్.

క॥ నాకంటె నకటయుత్తమ। యాకెయగుట చెప్పవలయునా యీగతి నీ
వాకునన నీదగు ప్రేమో।త్సేకమె చాటంగననుచుఁ జింతిలుచుండెన్. ౧౩౦.

వ॥ ఇట్లు తద్దయుం బ్రొద్దు చింతాక్రాంతరాయున్న ప్రభావతికిఁ బ్రద్యుమ్నుం డిట్ల
నియె. ౧౩౦.

క॥ పలుక వాకింతయు నాతోఁ। బలుకవు కరుణామృతంబు చిమ్మఁ గోకటియు లో।
నులుకవు నాదగు దైన్యపుఁ।బలు కవగణనమున వినుచుఁ బద్మదళాక్షీ. ౧౩౧.

క॥ చేరకయుండఁగ నాకొక। ఘోరపుటానయిడి నీవుఁ గూరిమికెడరై
కారుణ్యమెడలి నావెత। చేరువ నేవినుచునునికి చిత్రము తరుణీ. ౧౩౨.

క॥ దానవునకు నుదయించిన। దానవుగావున లతాంగి దయచాలదు నీ
మానసమున నీవిలఁ బ్రథ। మానసము స్త్రోరు గుణసమంచితవైనన్. ౧౩౩ [సశేషము]

జ య ద్ర థ నా ట క ము. (౪౫౬ - పుటశేషము.)

కల—(వెడలుచు) మహాప్రభూ! నాకు సెలవొసగుడు.

జయ— నేనెందుకు పెండ్లాడవలెను. ఈతడు తానెరిగినంతయు చూచినంతయు విన్నంతయు నాకు చెప్పుటలేదు.

కల— (తిరిగి వచ్చుచు) అయ్యా! తమరీసంగతి నింక మరువవలెను. క్రమముగా నంతయు వెల్లడికాగలదు. జయంతుని కాతనిపని కొన్ని దినములవరకుమాత్ర మీయకుడి. అంతట సర్వంబును తేటపడగలదు. మీభార్య యాతని విషయమయి యెట్లుమాటాడునో, మిమ్మెట్లు ప్రోత్సాహపరచునో యన్నియు మీరచూచెదరు. ఇంతలో నేనును నాప్రయత్నము చేయుచునే యుండెదను. తమరుమాత్రము బహుశాంతత నవలంబించవలెను.

జయద్ర—నీయిష్టమువచ్చినంత శాంతత నవలంబించెదను.

కల—సెలవొసగుడు. (నిష్క్రమించుచున్నాడు.)

జయద్ర—ఈకలహప్రియుడు బహుయోగ్యుడు. విద్వాంసుడగుటచే సమస్తవిషయములు చక్కగా నెరుగును. నాభార్యయందు దోషారోపణ బలపడెనేని (ఆమె నైజబాసి యుండుటవలన నాప్రాణోపద్రవము సంభవించినను) ఆమెను నాయింటినుండి వెడలనడిచెదను. నేనిక్కడిజనులంతటి రూపవంతుడను కాకుండుటవలనను వారివలె తియ్యని మాటలాడనేరకుండుటవలనను గదా యింత కష్టము సంభవించినది. ఇదిగాక నాకు యౌవనదశ దాటిపోయినది— సరే, ఇక్కడితో నాసౌఖ్యము సరి. నన్నామె విడిచిపోయినది.

ఉ॥ ఓరక పెండ్లిపెండ్లియని యాటల నూరుదురు గాని కాంతలన్
గోరుటకంటె లోకమున గొప్పదొసంగులు లేవు చూడగా
వారలు చిత్తమొక్కెడను వాక్యములొక్కెడ నిల్పి భర్తలం
జేరుట కష్టమైతనర చిత్రగతిన్ నటియింతురక్కటా!

క॥ ఇతరుల సౌఖ్యంబుల తా
సతతంబును గోరుచుండు సతి నాదను మన్
మదినమ్ము నరుని జన్మము
బతయే భువి పెట్టినీచ జన్ములకైనన్.

క॥ ధనికుల గృహముల బుట్టిన
జనులను తమవలలలోన సాధించి సతుల్
కనుగప్పి దుష్కృతంబుల
నొనరింతురు వేనవేలు నున్నతులయ్యున్.

[గుణవతి దుర్గుణ ప్రవేశింతురు.]

ఆమె యట్టిదేదైనచో నట్టిస్త్రీని బుట్టించినందుకు దైవము తన్నుతానే నిందించుకొనును. నేనుమాత్రము నమ్మను.

గుణ— ప్రాణనాథా! భోజనమునకు నూడనాయకులు విచ్చేసియున్నారు. ఇంత తడవాగిరి రేమి?

జయ—నా కేలోపము.

గుణ—అంత నీరసముగా కనిపించెద రేమి?

జయ—తల కొంచెము నొప్పిగానున్నది.

గుణ—రాత్రి నిద్రమేలుకొనుటచే వచ్చినది. నారుమాలుతో కట్టనిండు. తత్క్షణమే పోవును. (కట్టబోవును.)

జయ— నీరుమాలు కడుచిన్నది.

(రుమాలు తీసివైవగా నది క్రిందపడును.)

పోని అక్కడ విడువుము. నేను నీతో లోపలకు వచ్చెదను.

గుణ—మీకు తలనొప్పివచ్చుట నాకేమియు తోచకుండ నున్నది.

(ఇరువురు నిష్క్రమింతురు.)

దుర్గుణ—నాకు నేటికీరుమాలు దొరికినది. ఇది అమ్మగారి వివాహమునా డామెకు భర్తగారిచ్చినారు. ఆమె యిప్పటికిని దీనిలో నేదో మాహాత్మ్యమున్నట్లు ప్రాణతుల్యముగా జూచుకొనుచుండును. దీనితో మాటాడుచుండును. దీనిని పలుమారులు ముద్దిడుచుండును. పిచ్చివాడైన నామగడు దీనిని దొంగిలించుమని యెన్నెన్నిసారులో చెప్పియున్నాడు. దీనిపైనిగల పట్టుపువ్వులయొక్క పోలికను నే బాగుగ గ్రహించి పిమ్మట నాభర్తకిచ్చెదగాక! దీనితో నతడేమిచేయునో దైవమెరుగును. అతనిని సంతోషపెట్టుటయే నాముఖ్యమయినపని.

[కలహప్రియుడు ప్రవేశించును.]

కల—ఏమే! ఒక్కర్తెవు నిక్కడ నేమిచేయుచున్నావు?

దుర్గుణ—నన్ను మాటిమాటికి చీవాట్లుపెట్టకుండి. మీకొక వస్తువు నిచ్చెదను.

కల—నాకు వస్తువునిచ్చెదవా? మామూలువస్తువే?

దుర్గుణ—ఏమివస్తువు? చెప్పడు చూతము.

కల—నిర్భాగ్యపుభార్య దొరకకుటయనువస్తువు.

దుర్గు—ఇంతేనా? మీరడిగినరుమాలు మీకిచ్చినయెడల నాకేమి బహుమానమిచ్చెదరు?

కల—ఏరుమాలు?

దుర్గ—జయద్రథుడు గుణవతికి వివాహకాలమందిచ్చిన పట్టుపువ్వుల రుమాలే. నన్ను కౌంగిలించుకొనిరమ్మని మీరు చెప్పుచువచ్చినదే.

కల—దొంగిలించినావా?

దుర్గ—లేదు. ఇక్కడ మరచిపోయినారు. నాకుదొరికినది ఇదిగో చూడుడి. చూడుండి.

కల—భేష్! నీయంత భార్యయుండగా నాకు లోపమేమి? ఈలాగుతే.

దుర్గ—ఏమిచేయుటకై కావలెనో చెప్పుడు.

కల—(లాగుకొని) నీకీసంగతియేల?

దుర్గ—మీకింత యావశ్యకమయినపని లేనియెడల మరలనిచ్చివేయుడు. పాపము! ఇదిపోయెనేని గుణవతికి నిజముగా పిచ్చియెత్తును.

కల—ఇది నాకవశ్యముగానే కావలెను. నాకిక్కడ పనిగలదు. నీవవతలకుపొమ్ము.

కల—నేనీరుమాలు జయంతునిగదిలో విసిచిపెట్టెదను. జారశంకగల మనుష్యులకు గాలిమాటలే వేదవాక్యము లగును. ఇదివరకే జయద్రథునకు విషప్రయోగ తుల్యములగు మాటలుచెప్పి యాయనమనసు త్రిప్పినాను. ఇట్టిమాటలవలననే యెట్టి శాంతులహృదయములనైన గంధకపుగనులవలె మండునట్లు చేయవచ్చును. అదే యాయనవచ్చుచున్నాడు.

[జయద్రథుడు ప్రవేశించును.]

కేవలము ధన్వంతరియే వైకుంఠమునుండి దిగివచ్చినను తమకు నిన్నగల నిద్ర సౌఖ్యము నేడు గలుగునట్లు మందియ్యలేడుగదా?

జయ—అయ్యో! అయ్యో! ఎంతమోసము?

కల—ఏమి? మహాప్రభూ? ఇక నామాటలేల?

జయ—ఛీ! ఛీ! పో! నన్ను నడిసముద్రములో దింపినావు. ఇట్టివిషయము లించుక తెలియుటకంటె తెలియకుంటయే మేలు.

కల—అయ్యో! ఇప్పుడేమి?

జయ—నేటి యుదయమువరకు నామెదుర్వర్తన నేనించుకయును నెరుంగనుగదా! నేనేమియు చూడలేదు; వినలేదు; ఊహించనైన నూహించలేదు. నిన్నటి రాత్రి సరససల్లాపములతో సంతోషముగా నిద్రించితిని. జయంతునివద్ద లాచె బుగ్గలపై నాకు గానరాలేదు. ఎవ్వరేని దొంగిలింపబడినను కొల్లబోయిన వస్తువువలన నష్టము లేనన్నిదినము లాతనికి తెలియకుంటయే మేలుగదా!

కల—ఇట్టిమాటలు వినుటకూడ నాకు చాలవిచారకరముగానున్నది.

జయద్ర— నాసేనలోని సర్వభటులు నామె సుకుమారశరీరంబు ననుభవించిన నాసం గతి నేనెరుగకుంటి నేని నాసౌఖ్యమునకు భంగము కలుగకుండునుగదా! ఇక నన వలసిన దేమున్నది?— ఇక నాసంతోషమునకును తృప్తికిని నీరువదలెదను! ఇక నాకీయర్థము లెందుకు? భటులెందుకు? గుఱ్ఱము లెందుకు? బండ్లెందుకు? సముద్ర తరంగంబుల ధ్వని ననుకరింపజాలు గొంతులుగల ఫిరంగులారా! జయోత్సాహం బున నెగురు ధ్వజములారా! బుద్ధియు, బలమును, గర్వమును చూపుటకు తగిన తావగు సంగరములారా! మీకందరకు నొక్క నమస్కారము. నేటికి జయ ద్రథుని పని సరిపోయినది.

కల—ప్రభూ! ఏమిది?

జయద్ర—రాజద్రోహీ! జాగ్రత్త. పతివ్రతాశిరోమణియగు నాప్రాణేశ్వరియెడల కల్ల లాడెదవే? నా కామె దుష్టవర్తనకు ప్రత్యక్షప్రమాణము చూపుము. లేనియెడల నీప్రాణము పోగొట్టుకొనుటకు సిద్ధముగానుండుము.

కల—నామాటల నింతవరకు దెచ్చితిరా!

జయద్ర—నాకు కనుపర్చనైన కనుపర్చుము. కానిచో సందేహమేదియును లేనిరీతిని నాకు బుజావైన జేయుము. ఈరెండును కానిచో ప్రాణత్యాగమునకైన నొడం బడుము.

కల—అయ్యో!

జయద్ర— నిర్దోషినియగు నాప్రియురాలిపై లేనిపోని నేరము మోపి నామనస్సున కింత విచారము కలిగించి యుంటివేని నీకీపాపమే శాశ్వత నరకదాయక మగు ననుటకు సందేహముండదు. ఇక నీవెన్నడును భగవంతుని ప్రార్థించనక్కరలేదు.

కల—అయ్యో దేవుడా! అయ్యో దైవమా! రక్షించు రక్షించు. నేనును మనుష్యుడ నేనా? నాకు బుద్ధికూడ గలదా? ఇక నాకీయుద్యోగమక్కరలేదు. ఎంతనిర్భా గ్యుడను. నా న్యాయప్రవర్తనయే నాకొంప ముంచుచున్నది. ఓ నిర్భాగ్యపు ప్రపంచమా! ఇక నీలోకమందు న్యాయమార్గ ప్రవర్తన మెవ్వరికిని గూడదు! నా కింతలాభము చేసినందుకు మీకు నమస్కారము. నేడు మొదలు నే నెట్టిమిత్రు నైన నమ్మను. నాకిప్పుడు మిత్రతయే బంధమైనది.

జయద్ర—ఆగు. నీవు న్యాయదృష్టి యుండవలెను.

కల—న్యాయదృష్టి గాదు. నేను తెలివిగలవాడనై యుండవలెను. న్యాయదృష్టిగల మాబోటి వారుబుద్ధిహీనులై తమబాగు తాము చూచుకొనలేరు.

జయ—దైవసాక్షి. ఇంచుకసేపు నాభార్య పతివ్రతగా నే తోచును. వెంటనే యామె

దుష్ప్రవర్తన నాబుద్ధికి పొడకట్టు. ఆరీతినే నీవు సత్యవాదివనియు నసత్యవాదివనియుగూడ దోచుచుండును. నిన్న చంద్రబింబమువలెనున్న నాప్రియురాలి మోము నేడు నాకంటికి నామఖమువలెనే నల్లగా కనిపించుచున్నది. నాకీసంగతి స్పష్టమయినచో నే నెట్టికష్టములయిన నోర్చుకొనగలుగుదునుగదా!

కల— అయ్యో! తమకు జారశంక బాగుగా మనస్సున పట్టినది. మీమనోవేదనకు కారకుడ నేనగుట నాకు చాల విచారముగా నున్నయది. నామాటలు సహేతుకములని మీకుతోచవచ్చును.

జయద్ర—తోచితీరవలెను.

కల—తీరవలెను. ఎట్లు? ఇట్టివిషయములలో నిజము బుజువగుట యెంతకష్టము?

జయద్ర—నీమాటలు బలపరుచుటకు తగినంత కారణము నాకొక్కటి చెప్పుము.

కల—నాకింక నుద్యోగ మక్కరలేదు. ఈవిషయమును మనకెరువురకెంతదూరము జరిగినదిగాన నిక నేనెరిగినది చెప్పెదను. నిన్నరాత్రి నేనును జయంతుడును నొక్కచోట పరుంటిమి. నాకు పుప్పిపన్నుబాధవలన నిద్ర పట్టనేపట్టలేదు. కొందరు జనులు తామొనరించు కార్యమును నిద్రలో పలవరించుచుందురు. జయంతుడు నట్టివాడేగాన బహుచిత్రముగా పలవరించె.

జయద్ర—ఏమని?

కల—నాప్రియురాలా! గుణవతీ! యని నన్ను కౌగిలించుకొనెను. పిమ్మట కౌగిలి బిగియించి "ముద్దులగుమ్మా" యనుచు చెక్కిలిముద్దాడబోచ్చె. తరువాత నిన్ను దుర్మార్గప్రవిధి మూర్ఖుడగు జయద్రథున కిప్పించెగదా యనె.

జయద్ర—కటకటా! నీతికేదిలోకమా!

కల—ఇది కలయైయుండును.

జయద్ర—కలయైన తా నొనర్చియున్న కార్యమే కలగనెననుటకు సందేహమేమి?

కల—అట్లయిన నిదియు నామాటల బలపరచగలదు.

జయద్ర—ఇంక నామెను ముక్కలుచేసి గ్రద్దల కెగరవైచెద.

కల—తొందరవలన లాభములేదు. బాగుగ విచారించక యేకార్యమును చేయరాదు. మనకింక ప్రత్యక్షప్రమాణము దొరకలేదు. నాకీమాటమాత్రము చెప్పుడు. తమరెప్పుడయిన మీభార్యవద్ద పట్టుపువ్వులుగల చిత్రమగురుమాలు చూచితిరా?

జయద్ర—అట్టిరుమాలామెకేనె నొసంగితి. అదె యామెకు నా మొదటి బహుమానము.

కల— ఆసంగతి నే నెఱుగను; ఏదియో కాని, యామెయొక్క పట్టు పువ్వుల రుమాలుతోనే నేను జయంతుడు ముఖము తుడుచికొనగా జూచితిని.

జయద్ర—అజదైన యెడల నా—

కల— అది దైన నా మెడగద. మరియొక టైన నిదియు నా మాటల బలపరచగలను.

జయద్ర — ఆ నిర్భాగ్యునకు నలువదివేల ప్రాణములున్నను నిమిషములో నన్నిటి జంపి వేసెదను. నాకు కోపము వచ్చెనేని యుట్టి నీచు లెందరైన లెక్కా? కలహప్రియా! ఇటు చూడుము. నేనీ నిమిషమున శ్రమను విడిచి పైచుచున్నాను. ఇంక నా హృదయమున కీజన్మంబున శాంతి లేదు.

కల—తృప్తి పొందియుండవలెను.

జయద్ర—రక్తము కన్నుల జూడవలెను. రక్తము. రక్తము.

కల—తొందరపడకుడు; మీబుద్ధి తిరుగవచ్చును.

జయద్ర — అట్లు తిరుగదు. ఇంక తలచిన కార్యము జరిగితీరవలెను. నేనన్న మాటలకు లోకమంతట నిండియున్న వాయుదేవుడే సాక్షి. (మోకరించుచున్నాడు.)

కల— ఇంక లేవకుడు. (మోకరించుచున్నాడు.) జగంబెల్ల వెలిగించుచున్న మిత్రుండును, జగత్తున కెల్ల ప్రాణుండగు జగత్ప్రాణుండును సాక్షులుగా నే నింక మనోవాక్కాయ కర్మలయందు, ఎట్టికష్టములకైన నోర్చి మీవిషయమై పని చేసెదనని వాగ్దాన మొనర్చెద.

జయ— నీవు నాకొనరింపదలచిన ప్రత్యుపకారమును కృతజ్ఞతతో నంగీకరించితిని. ఇక మూడు దినములలో జయంతుని చావు నా చెవుల బడనిమ్ము.

కల—తమరా మాటయనుటయే యాతడు చచ్చుట. ఆమెను మాత్రము బ్రతుకనిండు.

జయద్ర—చంపుటకంటె కొరత వేసిన బాగుగనుండును రంకులాడి! తొత్తు! ఆచక్కని దయ్యము చావున కుపాయము యోచింతము. ఇటు రమ్ము. ఇక నిన్ను నా ద్వితీయ సేనాపతినిగా జేసెదను.

కల—నేనెన్నటికి తమవాడనే.

రంగము ౪. కోటగుమ్మము.

[గుణవతి, దుర్గుణ, విదూషకుడు ప్రవేశింతురు.]

గుణ—విదూషకా! జయంతు నిలయం బెక్కడ?

విదూ—ఏమో! ఎవరు చెప్పగలరు? ఆసంగతి భగవంతునికే తెలియవలెను.

గుణ—ఎందువల్ల?

విదూ— అతడు కడుశూరుడు. శూరులనిలయం బెంగుట యుండరు సెలగిన సంగతి
యే. ఇక నేనెట్లు చెప్పగలను?
గుణ—ఛీ! ఛీ! అతనిబస యెక్కడ?
విదూ—అతనిబస చెప్పుటకు వశతక్కువ.
గుణ—నీవిచ్చిమాటల కేమైన నర్థముగలదా?
విదూ—నేనాతని నిలయంబెరుగను. జయంతు నిలయంబు కల్పించిన నేమగుదు నైనా మీరెరుగుదురు.
గుణ—అతని నివాసము పట్టణజనుల నారసి నాకెరింగింపగలవా?
విదూ—"మాఖుఫీకొలది లోకులనెల్ల జవాబుసవాలుజరిగించి రిపోర్టు చేస్తాము."
గుణ—అతని నెట్లయిన గనుగొని యొక్కసారి మాదర్శనమునకు రమ్మని చెప్పుము.
విదూ—ఈకార్యము మానవప్రయత్నమునకు సాధ్యమేకాన చేయ యత్నించెదను.
[నిష్క్రమించెను.]
గుణ—దుర్గగా! నాచేతిరుమాలెక్కడ పోయియుండును?
దుర్గ—ఏమో నేనెఱుగను తల్లీ.
గుణ— నిజముగా నామెడనున్న కాసులపేరు పోయిన నేనింత విచారించను. నా మనోనాయకుడే నిశ్చలగంభీరహృదయుడు కాకుండిన నాయనకు నాపై నను మానము పుట్టించుట కిది చాలదా?
దుర్గ—మీ మనోనాయకునకు జారశంక లేదా!
గుణ—ఆయనకే? ఆయనజన్మించినది దక్షిణదేశముగాన, అక్కడి తీవ్రత్వ దట్టి గుణము లాయనమనసున లేకుండ నార్చియుండును.
దుర్గ—అదె ఆయనవచ్చుచున్నారు.
గుణ—జయంతునకు మరల నుద్యోగ మొసగువరకు నేనాయనను విడువను.
[జయద్రథుండు ప్రవేశించును.]
ప్రాణనాథా! ఏమివింతలు?
జయ—ఏమి! మనోనాయకీ! (తనలో) అబ్బ! లోనిమాట దాచుట యెంతకష్టము!
గుణ—ఎట్లుంటివి? ప్రాణనాథా! నానెమ్మది కేమిలోపము?
జయ—నీచేయి చూడనిమ్ము. నీచేయి తడిగానున్న దేమి?
గుణ—ఇదివరకీచెయ్యి ముదిమిగాని విచారముగాని చవిచూచియైన నెరుగదు.
జయ— ఈచేతికి దానగుణ మెక్కువైనదని తోచుచున్నది. ఈవేడిమి, తడి, కలిగి యుండుటవలన కొన్నిదినము లీచేతిని కట్టడిలోనుంచి యుపవాసవ్రతము లొ

రింపించవలయునని తోచుచున్నది. ఈ వేదిలో చిన్నదయ్యమొకటి ప్రవేశించిన దని యెంచెదను. మంచిచెయ్యి! త్యాగమందు కడునేర్పుగల చెయ్యి!

గుణ—తమరింక నట్లనవచ్చును. ఏలయన నాహృదయము మీపరంబొనర్చిన దీశే యుదయే.

జయ—ఔను. మనపూర్వులు పాణిగ్రహణముల, చేతులతో హృదయములు కలుపుకొనుచుండిరి. ఇప్పుడో చేతులు కలిపినచోట హృదయములు కలియవు. చేతులు కలియుటయే ముఖ్యము.

గుణ—నాకీసంగతులు చెప్పవద్దు. మీరొనర్చిన వాగ్దత్తము నిలుపుకొనుడు.

జయ—ఏమి వాగ్దత్తము?

గుణ—మీతోడ సంభాషించుట కేటువస్మని జయంతునకు వర్తమానము పంపితిని.

జయ—నాకంటిలో నలుసుపడినది. నీరుమాలిట్లిమ్ము.

గుణ—ఇదే తీకొనుడు.

జయ—ఇది కాదు. నేను నీకిచ్చినది.

గుణ—అది యిచ్చట లేదు.

జయ—లేదు!

గుణ—నిజముగా నే లేదు.

జయద్ర—ఇది గొప్ప తప్పిదము. ఆ రుమాలొక యోగిని మాతల్లిగారికి బహుమానము చేసి యది ధరించినవారికి వారిభర్త యెప్పుడును వశ్యులై యుందురనియు, వారు దానిని పారవేయుటకాని యన్యులకిచ్చుటగాని జరపినచో వారిభర్తలకును వారికిని వివాదము తప్పక సంభవించుననియు చెప్పెను. మాతల్లి తన కవసానంబు తటస్థించినప్పుడు నాకిది యొక్క గొప్ప బహుమానంబుగా నొసంగె. దానిని నీయుంపలి కూర్మిచే నీకొసంగితి. నీవది పారవేయుటగాని యొకరికిచ్చుటగాని చేసితివేని యది గొప్పతప్పు.

గుణ—అంతమాహాత్మ్యముండునా?

జయద్ర—నామాట నమ్ముము. అహోరాత్రంబు లడవులనుండి నిద్రాహారంబులు మాని, తపంబాచరించు యోగీశుల మాహాత్మ్య మింతింతని చెప్పవలయునా!

గుణ—మాహాత్మ్య ముండవచ్చును.

జయద్ర—కనుకనే బాగుగా వెదకుము.

గుణ—మీరు నాకట్టిదాని నొసగకుండిన బాగుగనుండునుగదా!

జయద్ర—ఎందువలన?

గుణ—అంతకోపముతో మాటాడెదరేమి? [సశేషము.]

వల్లూరి - పద్మనాభరాజు.

సూర్యశతము. (౪౪౨-వ పుట శేషము.)

స్ర॥ ధూర్ధ్వస్తాగ్ర్యగ్రహాణి ధ్వజపటశకలాం దోళితేందూనిదూరం।
రాహాగ్రాసాభిలాషా దనుసరతి పున ర్దత్తచక్రవ్యథాని।
భ్రాంతాశ్వశ్వాసహేలా ధుతవిబుధధునీ నిర్ఝరాంభాంసిభద్రం।
దేయాసుర్వోవదవీయో దివిదివసపతే స్స్యందన ప్రస్థితాని॥ ౬౬॥

మ॥ గ్రహముల్ధూర్హతి ముందురాలఁగఁ, బతాకం జంప్రుఁదుయ్యాల యూఁ॥
గ, హారంబొప్పఁగ రాహురా మరలఁ జక్రంపు న్నెగుల్వాపుచున్।
వహనభ్రాంత తురంగమోచ్ఛ్వసిత హేవాకోద్ధుత స్వర్ధుని।
లహరుల్ప్రాచు రథప్రచారములు శ్రీలం జాలమిమ్మేతెడున్॥ ౬౬॥

స్ర॥ అక్షేరక్షాంసిబధ్య ప్రతిసరవలయై ర్యోజయంత్యో యుగాగ్రం।
ధూస్తంభే దత్తధూపాః ప్రహితసుమనసో గోచరేకూబరస్య।
చర్చాంచక్రేదధత్యో మలయజరజసా సిద్ధవధ్వస్త్రిసంధ్యం।
వందంతే యంన్యమార్గే సనుదతుదురితా న్యంశుమ త్స్యందనోవః॥ ౬౭॥

మ॥ అమరస్త్రీలు త్రిసంధ్యమేరథము సమ్యగ్భక్తితో మ్రొక్కి, యు।
క్షమునన్రక్షయమర్చి, కాడికొన నక్షత్రమ్ములంగూర్చి, ధూ।
పము ధూస్తంభమునందు గూబరమున న్పద్మమ్ములర్పించి, చ।
క్రమునం న్గంధమలంది, కొల్తు, రది దుష్కర్మమ్ముల న్దున్మెడున్॥ ౬౭॥

స్ర॥ ఉత్కీర్ణ స్వర్ణరేణు ద్రుతఖుర దళితా పార్శ్వయో శ్శశ్వదశ్వై।
రశ్రాంతభ్రాంతచక్ర క్రమనిఖిలమిల న్నేమినిమ్నాభరేణ।
మేరోర్మూర్ధ్న్యఘంవో విఘటయతురవే రేకవీథీరథస్య।
స్వ్యాప్మోదస్త్రాంబురిక్త ప్రకటితపులినో ద్ధూసరస్వర్ధునీవ॥ ౬౮॥

మ॥ కనకక్ష్మాధర శృంగలగ్న, హయరింఖాభగ్న, పార్శ్వద్వయీ।
ఘనవిక్షిప్త పరాగ, నిత్యభరభుగ్నభ్రాంత చక్రాంతని।

---

౬౬. ముందు=ఎదుట. గ్రహములు=అంగారకాదులు. ధూర్హతిన్=బండికంటి తోలనుండు నిరుసుకొనతాకున. పతాకన్=జెండాగుడ్డచే. హారంబు=బలాత్కారము. చక్రంపున్నెగులు=బండికల్లను సుదర్శనచక్రసంబంధియైనబాధను. వహన......లహరులు=రథముపూనుటచే నలసినగుఱ్ఱముల నిట్టూర్పుచే లీలతో నెగయింపబడిన వేల్పుటేటి వెల్లువగలవి. శ్రీలన్=సంపదలచే.

౬౭. త్రిసంధ్యము=ఉదయమధ్యాహ్న సాయంకాలముల. అక్షము=ఇరుసు. ధూస్తంభము=ఏడికోల యమర్చుచోటు. కూబరము=నొగ. అలంది=పూసి. దుష్కర్మములు=పాపములను.

మ్న, గజో ష్ఠోద్ధృత వారిదృశ్యపులినా మర్త్యస్రవంత్యాభ, ఘా।
ఘని తేరొక్కటి యేగువీథి యఘమున్మూలించి యేలున్నిముల్॥ ౮౮॥

స్ర॥ సంతుం నాకాలయానా మనిశమపయతాం పద్ధతిః పక్తిశ్రేవ।
క్షోభో నక్షత్రరాశే రకృశరయమిళ చ్చక్రపిష్ట స్యధూళిః।
హేమాద్రాదో హరీణాం సురశిఖరిదరీః పూరయ న్నేమినాదో।
యస్యావ్యా త్త్రీప్రభానో స్సదివిధు వియథా వ్యక్తచిహ్నో రథోవః॥ ౮౯॥

చ॥ సవినయులై నమస్కృతులు సల్పఁగ నెప్పుడు వేగుదెంచు ఖల్।
దివిజాలబంతి, పద్ధతి, యుదీర్ణరయోద్ధుర చక్రచూర్ణితా।
వనని వహమ్ము, దుమ్ము, ఖనటద్ధయహేషలు, నేమిఘోషముల్।
దివి, భువిబోతేఁ జిహ్నములు దేనికిటుల్రవితేరదే బ్రోచెడున్॥ ౮౯॥

స్ర॥ నిష్పందానాం విమానా వళిషితతదివాం దేవబృందారకాణాం।
బృందై రానందసాంద్రో ద్యమమపి వహతాం విందతాం వందితుం నో।
మందాకిన్యామమందః పులినభృతిమృదు ర్మందరే మందిరాఖే।
మందారై ర్మండితారం దధదరిదినకృ త్స్యందనస్త్రాన్మ దేవః॥ ౯౦॥

మ॥ యతనాస్పందవిమానిబృందము లమందానందులై చెందియుఁన్,।
గతివేగంబున, వందనంబులిడ నందన్లేక, ద్యోసింధు సై।
కతమందించుక మందతంబొరయఁ జక్క న్మందిరస్మందర।
స్థితి, మందారములుం బ్రదేనియరి, నా తేరాక్కమిమ్ముఁ సేరుల్॥ ౯౦॥

౮౮. కన......లగ్న = మేరుశిఖరమందున్నది. హయ......గ్న = గుఱ్ఱముల డెక్కలచే నలిగినది. పార్శ్వ......పరాగ = రెండుప్రక్కల వట్టముగఁ జిమ్మఁబడిన దుమ్ముగలది. నిత్య......నిమ్న = ఎడతెగని బరువుచేఁ దిగఁబడి తిరుగు బండికంటియంచుచేఁ బల్లమైనది. నిజ......ఆభ = తనఁదగు వేఁడిచే (నావిరిగ) నెగరుంపఁబడిన నీరుగలది యగుటం గనుంగొనఁదగు నిసుకతిన్నెలు గల చదలేటివంటిది. అఘము = దుఃఖము, పాపము. ఉన్మూలించి = పెల్లగించి.

౮౯. పద్ధతి = దారి. ఉదీర్ణ......నివహమ్ము = కడువడినెసఁగు తన (బండి) కంటిచే బిండిచేయఁబడిన చుక్కలది యగు గుంపు. ఖనటత్......హేషలు = మింట నర్తించు గుఱ్ఱముల సకిలింపులు. నేమిఘోషముల్ = చక్రాంతపుధ్వనులు. ఏ బ్రోచెడున్ = (మిమ్ము) రక్షించుఁగాత.

౯౦. యత......బృందములు = ప్రయత్నమున నిలుకడగల (విమానములుగలవారు) దేవతలగుంపులు. ద్యో...సైకతమందున్ = ఆకాశగంగ యిసుకతిన్నెలయందు.

స్ర॥ చక్రీ చక్రారపఙ్క్తిం హరిరపిచహరీన్ ధూర్జటిర్ధూర్ధ్వజాంతా।
నక్షం నక్షత్రనాథో రుణమపివరుణః కూబరాగ్రం కుబేరః।
రంహస్సంఘస్సురాణాం జగదుపకృతయే నిత్యయుక్తస్యయస్య।
స్తౌతిప్రీతిప్రసన్నో న్వహమహిమరుచే స్సోవతాత్స్యందనోవః॥ ౭౧॥

చ॥ అరయఁ ద్రిలోకియందిరుగు నర్కుని దేయరదంపుఁ జక్రమం।
దరములబంతిఁజక్రి, హరి యాహరుల, న్వరుణుం డనూరుఁ, గూ।
బరము గుబేరుఁడు, న్సురలు భాసురవేగము, నక్షమున్వల।
క్షరుచి, రుచిప్రసాదయుతి సన్నుతి యింతురు మిమ్ము దేలెడున్॥ ౭౧॥

స్ర॥ నేత్రా హీనేనమూలే విహితపరికర స్స్నిగ్ధసాధ్యై ర్మరుద్భిః।
పాదోపాంతేస్థితోలం బలిహరిరభసా కర్షణాద్బద్ధవేగః।
భ్రామ్య న్వ్యోమాంబురాశా వశిశిరకిరణ స్స్యందనస్సంతతంవో।
దిశ్యాల్లక్ష్మీమతుల్యా మమలిత మహిమే వాపరో మందరాద్రిః॥ ౭౨॥

మ॥ బలిహర్యుత్కటకర్షణాత్తర యమాప్తస్వార్థులౌ వేల్పుట।
య్యలు పాదావనిఁ నిచ్చ మెచ్చఁగను నేత్రాహీన మూలాహితో।
జ్జ్వలబంధంబు వియత్పయోనిధి పరిభ్రాంతం బతుల్యంపు ల।
క్ష్ములు మీకుం దరిగొండ రెండవది నాఁజోద్యైన యానంబిడున్॥ ౭౨॥

ఇతి రథవర్ణనమ్.

మందిరత్...స్థితిన్ = ఇల్లువంటి మందరగిరి యునికితో. మందారములు = నందన ద్రుమకుసుమములు. దేనియరిన్ = ఏయరదంపుఁజక్రమున. అర్కుని = సూర్యునిది.

౭౧. అరయన్ = రక్షించుటకు. అరములు = ఆకులరెక్కు. చక్రి = విష్ణువు. హరి = ఇంద్రుఁడు. ఆహరులన్ = ఆ యరదపుఁ గుఱ్ఱములను. కూబరము = నొగను. సురలు = శివాదిదేవతలు. భాసుర = అధికము. అక్షమున్ = ఇరుసును. వలక్ష రుచి = (తెలివెలుఁగు) చంద్రుఁడు. రుచిప్రసాదయుతి = ప్రేమచే ననుగ్రహ సంబంధముగల. అది = ఆరథము.

౭౨. చోద్య......నంబు = వింతయగు సూర్యుని తేరు. తరి......నాన్ = వేరొక మందరమో యనఁగా. బలి......రయము = (శక్తిగల గుఱ్ఱములు, బలిచక్రవర్తి, విష్ణువును) బాగుగలాగుటచే, నందఁబడిన వేగముగలది. ఆప్తస్వార్థులు = ఫలించిన తమకోరికలు గలవారు. పాదావని... ..చరణప్రదేశము =

మండలవర్ణనమ్.

స్ర॥ యజ్జ్యారమోబీజమహ్నా మపహతతిమిరం చక్షుషా మంజనంయ।
ద్ద్వారం యన్ముక్తిభాజాం యదఖిలభువన జ్యోతిషామేకమోకః।
యద్వృష్ట్యంభోనిదానం ధరణిరససుధా పానపాత్రం మహద్య।
ద్దిశ్యాదీశస్యభాసాం తదవికలమలం మంగళం మండలంవః॥ ౭౩॥

చ॥ పగళుల జొడ్డవిత్తనము, బాధితతైమిర చాక్షుషాంజనం।
బు, గవను ముక్తకోటికెది, మూడుజగంబుల వెల్గువెల్గఁ బో।
ల్పగు నాకయిమ్ము వృష్టిసలిలాదినిమిత్తము గోరసామృతం।
పు గరగ నిత్యపూర్ణము నభోమణి బింబము సంబరంబిడున్॥ ౭౩॥

స్ర॥ వేలావర్తిష్ణుసింధోః పయఇవఖమివా ర్థోద్గతాగ్ర్యగ్రహాడు।
స్త్రోతోద్భిన్నస్వచిహ్నం ప్రసవమివమథో రాస్యమస్యన్నసాంసి।
ప్రాతఃప్రాష్ణోశుభాని ప్రశమయతుశిర శ్శేఖరీభూతమద్రేః।
పౌరస్త్యస్యోర్ధ్వభస్త్రీ స్త్రిమితతమః ఖండనం మండలంవః॥ ౭౪

మ॥ ఎద నానందముఁజిమ్ము పుష్పసమయాస్యేవ త్స్ఫురల్లతికా।
ధ్యుదయంబో, గ్రహముఖ్యతారకము లర్థోదిత్వరంబుల్దగన్।
జదలో, పొంగు పయోధితోయమొ తటిన్, బ్రాతఃకుభృచ్ఛేఖరం।
బదలించు బ్రవిబింబ మంధతమసం బెల్లెల్ల దుఃఖంబులన్॥ ౭౪॥

ఉపాంతపర్వతభూమి. నేత్ర......బంధంబు=(సారథి శ్రేష్ఠునిచే, కవ్వపుఁ త్రాడైన వాసుకిచే) మొదటఁ గుదిరింపఁబడిన దిట్టమగు కట్టుకలది. వియత్......భ్రాంతంబు=చదలను కదలిని దిరుగునది. అతుల్యంపులక్ష్ములు=సాటి లేని సంపదలు.

౭౩. బాధి......నంబు= చీఁకట్లను రోగవిశేషములను బోఁగొట్టు కన్నులదైన కాటుక. గవను= ద్వారము. ఆదినిమిత్తము=మొదటికారణము. గోర....గరగ=భూమియందలి నీరసు నమృతమున కాబుకోర.

౭౪. పుష్ప...దయంబో=వసంతము మొదట నించుకతోఁచు చిగుళ్ళ పూలు మొదలగు చిన్నెలవెంపో. అర్థోదిత్వరంబులు=సగముతోఁచునవి. ప్రాతః......రఁబు=ఉదయాద్రికి శిరోమణి. [సశేషము.]

ఆకుండి-వ్యాసమూర్తిశాస్త్రి.

మృచ్ఛకటికము. (౭౪-పుట శేషము.)

విట—ఉ॥ లోనిదవానలంబు నవిలుంటితమైన కవళ్ళచేవలెన్।
ధూనతగాలిపోసికొను మిన్నులవంటి పయోధరాళిచేఁ।
జై నుదయించు గంధవహ బాలతృణాంకుర పఙ్క్తి నొప్పి ధా।
రానిచయంబులో మణిశరంబులతోవలెఁ బృథ్వి గ్రీలెడున్॥

వసం—బావా! ఇదో మరియు నొందుము!

శా॥ తారమ్మన్నగతిన్ శిఖండులు మహారావంబులం జేయఁగా।
భీరుత్వంబునఁ జెంటికొంగ దివి నుర్విభ్యాతి కాఁగిళ్ళెడన్।
చే రాయంచలు పంకజాళివిడి సోద్వేగంబు గామిన్గనన్।
బారల్సాఁచెదు మేఘుఁ డెల్లదెసలన్ బల్కొటుకల్ సల్లుచున్॥

విట—అవు నట్లెయుండె! కాని యిదిచూడుము!

మత్తకోకిల॥ ఆడకుండఁగఁ దమ్మిగన్ను లహర్నిశంబు నశింపఁగాఁ।
బాఁడుమెర్పుల మాసి చీకటి పర్వ, మూఁతలువాఱ ది।
క్కోట్రికమెల్లఁ, బయోధరాలయ కూటవార్ధర ధామలోఁ।
గోడిమబ్బుల యుల్లిచిలల్ గొని కూర్కఁబోలు జగత్తహో!॥

వసం—బావా! ఇదియెట్లున్నదో చూడుము!

ఉ॥ తారలసాధువం దుపకృతం జెటులట్టులు నాశమొందె, ది।
గ్నారులు శోభదక్కినవి కాంతవియుక్తత గ్రమ్ముచేరఁగా,।
వారకదేవతాధిపతి వజ్రశిఖిం గడులోనఁ గాలి పె,
న్నీరయి యంతరిక్షమదె నేలకుడిగ్గెడు నాఁ దలంచెదన్॥

మరియుఁ జూడవయ్య!

క॥ లలిమేఘుఁ డెగిరిదుముకుచు।
జలజల వర్షించి తిమిరసంతతి నెలపున్।
బోలిసెరిగల పురుషునివలెఁ।
బలురూపంబులను దాల్చు బహుచిత్రగతిన్!॥

విట—ఇదెట్లున్నది!

మాలిని॥ మించులమించుచు, మిక్కిలినవ్వుచు మీఁదిబలాకశతంబులతో,।
నెంచక చిన్కుశరంబుల దూయు మహేంద్రధనుస్సున గంతిడుచున్,।
గొంచక వజ్రనినాదము దిక్కులఁ గ్రుమ్మచుఁ, దూలుచు గాడ్పులఁ, గా।
న్పించెడు మిన్నులు ధూపితమై బహునీలభుజంగ సమూహ్బతతిన్!॥

వసం— క॥ ఓరీ జలధర! దయఁజని
గిరమరయుచున్న నానగేడివగుచు న
గ్జారవముల బెదరించెదు
ధారాహస్తములతోఁ దడవుదు ఛీ! ఛీ!॥
ఓయీ! శక్రుఁడా!

భుజంగప్రయాతము.

ప్రియుం గోర్కెఁగూడంగ నేపోవు త్రోవన్
నయంబేని రోధించి నన్నాపఁగాళ్యం
బయిన్నాఁగిల్చి బిట్టుర్మి జల్లొప్పుబల్లార్తి
ట్లదేమోయి నన్నెన్నెపుడాసించినావా?॥

మరియు,

తే॥ గీ॥ మును పహల్యను గౌతమముని నటించుఁ
జెనయఁ బ్రేలిన గతిశక్ర! సిగ్గుమాలి
నన్ను నరికట్టి జలదుని నావలపు గ్ర
హింపఁగల యూహ నే తొలఁగింపవయ్య!॥

అట్లు కాదేని, పోనీ!

క॥ పొరివలువు లుఱుము శక్రా!
కురియింపుము రాల్ప నూర్లకోలఁది గఁ బిడుగుల్
పరమప్రియులను గూడెద
పరుగెత్తెడు స్త్రీలఁ గట్టువశమా నీకున్?॥

క॥ కొంచెక వారిధరుఁడు న
ర్జించినఁ దగుఁ బుగ్గులను జెడునిష్ఠురతల్;
చంచల! ప్రమదలగాసిలు
వించుక రేనరయవీవు నేలిటు లకటా!!॥

విట— అమ్మా! ఉపాలంభము కట్టిపెట్టు! నీకీయది యుపకారిణియె యగుంగదా!
చూడుం!

మత్తకోకిల॥ వేల్పుచేనుఁగు పెన్నరంబున బ్రేలుబంగరుపగ్గమై
నల్పుకొండల నెత్తమందున నాటు తెల్లపతాకయై
మేల్పునల్ గల దేవనాయకు మేడలోపలి దివ్వెయై
పొల్పుమీఱెడు మెఱ్ఱు నీప్రియముఖ్యులోఁ గిలి చెప్పెడున్!॥

వసం—బావా! అవును! అదే యీగృహము!

విటు—క॥ కళలన్ని కలియఁదెలిసితి।
విలసీకుపదేశమేమి రేనాకరింపం।
గలనరయినఁ జెలిమిరజ్జులు।
పలికించెదు, నీచటుదూతి వరుఁ గినిశుకువూ!॥

క॥ కోపంబెచ్చిన రతిచెడుఁ,।
గోపమె లేకున్నఁ బండుకోను గామంబుల।
గోపించి కోపపఱుపుము।
నీపెనిమిటి నెలయఁజేసి నీవు నెలయుమా!॥

ఇట్లు చేసెదుగదా?— ఓయి! ఓయి! చారుదత్తునిగారితో నివేదింపుండీ!

ఉ॥ మార్దవవత్కదంబమును మబ్బునసీపము వల్చువేళ, స్త్రా।
హార్దము గుల్కఁగాంచు గృహముందెను ముంగురులాక్చుకొంచు నా।
వార్దము మెర్పు లుర్ములను భర్జన చేసినఁ గాంచఁగోరితల।
గర్దవలిప్త నూపురపుఁ గాళ్ళను క్షాళన చేసికొంచిదే!॥

చారు—(ఆకర్ణించి) ఓయీవయస్యా! ఇదియేమిరా తెలిసికొనవోయి!

విదూ—మీరానతిచ్చినట్లే! (అని వసంతసేనం జేరఁజనియాదరముదోఁప)—అమ్మా! నీకుస్వస్తి!

వసం—అయ్యా! ఇదె వందనము చేయుచున్నదాన! తమకు స్వాగతముగదా? బావా! ఇదిగో ఛత్రధారిక! ఇది తమదగుఁగాత!

విటు—(తనలో) ఈయుపాయము చేసి నిపుణముగా నన్నిటఁ బుచ్చెంగదా! (ప్రకాశముగా)—అట్లేకానీ! అమ్మా! వసంతసేనా!

తే॥ గీ॥ దంభకూటానృత కపటోత్పత్తిభూమి।
యధికశఠరతి కేళికృతాలయంబు।
స్వాత్తసురతోత్సవమ్ము వేశ్యాపణమ్ము।
దాన దాక్షిణ్య పణ్య ప్రధానసౌఖ్య।
నిష్క్రియ సుసిద్ధియగుగాత నీకునిచ్చ!!॥

(అని నిష్క్రమించెను.)

వసం—ఓయీ మైత్రేయా! మీద్యూతకుఁడెక్కడ?

విదూ—(తనలో) ఏమి యీయాశ్చర్యము? జూదగాఁడని పల్కరించుచుం ప్రియవయస్యుని నలంకరించుచున్నది! (పైకి) అమ్మా! ఇఁదుగో! ఈ శుష్కవృక్షవాటికయందుఁగదా!

వసం—మీదానికి శుష్కవృక్షవాటికయని పేరేల?

విదూ—అక్కడ అన్నానికున్నదా? పానానికున్నదా!

వసం—(చిఱునవ్వు నవ్వుచున్నది.)

విదూ—అయినఁ బ్రవేశింపవమ్మా!

వసం—(జనాంతికముగా) ఇందుఁ బ్రవేశింపఁగానే యేమని యుచ్చరింపఁదగునో?

చేటి—ద్యూతకరా! 'ప్రదోషము నీకు సుఖమేకదా' యని.

వసం—ఇట్లు నేననవచ్చునా?

చేటి—అవసరమే యనిపించెదం.

విదూ—అమ్మా! లోనఁజొరుము!

వసం—(ప్రవేశించి చేరఁబోయి—పూలతో మేనునిమురుచు) అయ్యా! ద్యూతకరా! ప్రదోషము తమకు సుఖమేగదా?

చారు—(అవలోకించి) ఓయీ! వసంతసేన సంప్రాప్తమయ్యెఁగా! (అనుచు హర్షముతో లేచి) ఓసీ! ప్రియురాలా!

తే॥ గీ॥ సతతజాగ్రత్త నాప్రదోషములు గడిచెః।
నిరతనిశ్వాసినౌ నాదు నిశలుఁజనియెః।
విప్పగన్నుల కల్కిరో! చెప్పనేల!।
నిన్నుఁగూడిన కతమున నేఁటిపూఁటఁ।
దోఁచె శోకాంతకరము ప్రదోషకంబు॥

అయితే నీకు స్వాగతమేగదా! ఇదిగో పీఠము! దీనం గూర్చుండుము!

విదూ—ఇదె యాసనము! దీనిమీఁదఁ జదికిలబడవమ్మా!

[వసంతసేన నాట్యముతో నాసీనకాఁగా నందఱును గూర్చుండిరి.]

చారు—వయస్యా! చూడు!

క॥ చెవికొన ప్రేలుకడిమి నీ।
ర్నవయఁగ నభిషిక్తమొందు నేలఁత స్తనములౘ।
యువరాజపదవి నిలిచెడు।
నవనీపతి సుతునిపగిది నదిఁగో! కంటే!॥

మరియు వసంతసేన వలువలజత తడిసినది. మేలు ప్రధానవస్త్రములను దెప్పింపవోయి!

విదూ—తమరేది యానతిచ్చిన నట్లే! [సశేషము.]

వా. వాసుదేవశాస్త్రి.

స్త్రీ హి తో ప దే శ ము. (౪౩౪ - పుట శేషము.)

ప్రసవకాలపరిమాణము.—ప్రథమప్రసవము తరుచుగా రెండుజాములసేపు పట్టును. అనగా గట్టినొప్పులు ప్రారంభమయిన తరువాత రెండుజాములు. నొప్పులు ప్రారంభమైనది మొదలుకొని చూచినయెడల నాలుగుజాములుపట్టును. రెండవకాన్పునకు ఇందులో సగము కాలము పట్టును. ఒక్కొకప్పుడు తరువాత కాన్పులు చాలసేపు పట్టునవిగాను, మొదటి మొదటికాన్పులే త్వరితముగా తేలునవిగాను ఉండును. తరుచుగా చాలసేపు కష్టపడుకాన్పులే మదకు సెగ్గునవిగా నెంచవలసి యున్నది. నొప్పులకు ఓరిమిచేసి ఏవిధమయిన అక్కరకుమాలిన ప్రయత్నమును చేయక మాత్రము ఉండవలెను. తనప్రయత్నముతో నిమిత్తము లేకుండ జరుగురీతిని జరుగనిచ్చిన యెడల ప్రసవించిన పిమ్మట కలుగునొప్పులు మొదటికాన్పునకు ఉండవు. తరువాత తరువాత ప్రసవించుటలో కొంచెముగాను పిమ్మట విశేషముగాను నొప్పులు కలిగి యుండును. ప్రసవానంతరమందు కలుగు నొప్పులును, గర్భము మరల యథాస్థితికి వచ్చుటకు భగవంతుడు ఏర్పరిచినవిగనుక ఆట్టినొప్పులు పోవుటకు ఔషధములు మొదలయినవి పుచ్చుకొనగూడదు. విశేషముగా బాధగా నున్నయెడల కొంచెము తగ్గించుటకు వైద్యునియొద్ద మంచియౌషధములు గలవు.

పైని వ్రాయబడిన అంశములవలన సుఖప్రసవము మూడు అవస్థలు గలదిగా నెంచబడవచ్చును— ప్రథమావస్థలో గర్భగళితమనగా శిశువు క్రింది భాగమునకు వచ్చుటయును లీగెవచ్చుటయును కలుగును. రెండవ అవస్థలో కోతనొప్పులు ప్రారంభమై గర్భద్వారము శిశువు వెలుపలకు రాదగినట్లుగా వికసించును. మూడవ యవస్థలో త్రోపుడునొప్పులు కలుగును. పిమ్మట ప్రసవించును. ఈమూడు అవస్థలలో మొదటి యవస్థయందు అనగా నొప్పులు ప్రారంభముకాకమునుపు గర్భిణిస్త్రీ ప్రసవగృహమందే యుండనక్కరలేదు. తిరుగుచు పనులు చేయుచు నుండవచ్చును. తిరుగుచుండుటయే మంచిది.— రెండవ యవస్థలో అనగా నొప్పులారంభమైనతరువాత ప్రసవమునకేర్పడిన గదియందే యుండవలెను. ఈ అవస్థలో సర్వదా మంచము మీద పరుండియే యుండగూడదు. గదిలోనే కొంచెము అటు ఇటు తిరుగుచు నొప్పి వచ్చినపుడు పరుండి ఈలాగున జరిగించవలెను. ఈ మొదటి రెండు అవస్థలలోను నొప్పులుతగ్గునను భ్రమతో మంత్రసానులు మొదలయినవారు చెప్పరీతిని గర్భిణిస్త్రీ యెంతమాత్రము తినకగూడదు. ఆప్రకారముగా చేసినయెడల బలహీనమై ప్రసవము మరింత ఆలస్యమగును. అది యెంతమాత్రమును కార్యకారియగాదు. ఎందువల్లననగా రెండవ యవస్థలో గర్భద్వారము క్రమక్రమముగా వికసించుచుండును. అది బాగుగా వికసించకపూర్వము శిశువు వెలుపలకువచ్చుటకు ఎంతప్రయత్నము

చేసినను కార్యములేదు. ఒకవేళ అటువంటిస్థితిలో అనగా ద్వారము బాగుగా వికసించని స్థితిలో శిశువును వెలుపరించుటకు ప్రయత్నము చేసినయెడల విశేష ప్రమాదము అనగా గర్భద్వారము పగులుటకూడ తటస్థించగలదు గనుక మూడవ అవస్థ అనగా త్రోపుడునొప్పులు కలుగువరకును తినకకూడదు. మూడవ అవస్థలో మంచముమీద పరుండియుండవలెను. ఆ అవస్థలో కొంచెము ప్రయత్నముచేసి తినికిన తోడనే శిశువు వెలుపలికివచ్చును. ఆసమయములో పయికి గట్టిగా కేకలువేసి యేడ్చినయెడల కొందరికి బాధ నయముగా నుండును. ఆలాగున ముఖ్యముగా చేయవచ్చును.

రెండవ అవస్థలో నొప్పులు వెన్నున వ్యాపించియుండును గనుక వట్టిచేతితో కాక ఒక చిన్నదిండు వెన్నున ఉంచి, గర్భిణిస్త్రీయొక్క ముఖ్యబంధువులైనను లేని యెడల మంత్రసానియైనను గట్టిగా అదిమిపట్టినయెడల చాలసుఖముగా నుండును. వట్టిచేతితో అదిమినయెడల వెన్ను ఒరిసి బాధించును. మూడవ అవస్థలో నొప్పి వచ్చినప్పుడెల్ల కడుపుమీద చేయియుంచి గట్టిగా నొత్తుచువచ్చినయెడల సుఖముగా నుండును. ప్రసవించుసమయములో గర్భిణిస్త్రీలు కన్నులు మూసికొనియే యుండవలెను. తెరిచి చూచుచున్నయెడల ఎఱ్ఱబడి మంటలుపెట్టును. ప్రసవ గృహము విశాలమయినదిగా నుండవలెను. వాయుప్రసారము ఉండవలెనుగాని బొత్తుగా లేకుండ ఉండగూడదు. మంచము తగినదిగా నుండవలెను. నులక మంచముమీద పల్చని పరుపును మంచమునకు కాళ్లదిక్కున కాళ్ళతొక్కిపెట్టి యుంచుకొనదగిన సదుపాయమును ఉండవలెను. మంచము మోకాలెత్తు గలదిగా నుండవలెను. మంచముదగ్గిర అడుగు ఎత్తు చిన్నపీట యుండవలెను. మంచము బాగుగా బిగించబడి యుండవలెను. జోలిగా నుండగూడదు. పట్టెమంచమయిన శ్రేష్ఠము.

ప్రసవించుటలో పుచ్చుకొనవలసిన జాగ్రత్త.— ప్రసవించు గదిలో మంచి కత్తెర లేక చాకు, దారము, సూదె యిటువంటి వెంటనే కావలసిన వస్తువులన్నియు జాగ్రత్తచేసికొని సిద్ధముగా నుంచుకొనవలెను. ప్రసవించిన వెంటనే తనకును శిశువునకును అవశ్యమగు బట్టలు గుడ్డలుకూడ సిద్ధముగ నుంచుకొనవలయును.

నొప్పి లిక కలుగుననగా శరీరతత్వముకొలది ఒకటి లేక రెండు డబ్బుల యెత్తు ఒట్లాముదము పుచ్చుకొనినయెడల మలమూత్రకోశములు సులువుపడి ప్రసవమునకు సులభముగా నుండుటయే గాకుండ ప్రసవించగానే తాను ఆపుకొనలేని పురీషోత్సర్గము కాకుండును.

ప్రసవించు సమయముతో బలువైన చీరలు మొదలైనవి కాకుండ తేలికైన

చిన్న సన్నబట్ట మొలవరకును చుట్టబెట్టుకొని యుండవలెను. రవిక తొడుగుకొనగూడదు. మంచముమీద మెత్తని పల్చనిపరుపు ఉండవలెనని పయిని చెప్పియుంటిని గదా!

ప్రసవగృహము తలుపులుమూసివేసి లోపల ఊపిరి సలుపకుండ జేయగూడదు. లోపలికి కొంచెముగాలి వచ్చుచుండవలెను. గదిలో అత్యుష్ణముగా చెమటలు పోయుచు గుమాయించుచున్నయెడల ప్రసవించుస్త్రీకి మరింత కష్టముగా నుండును గనుక ఆగది సమశీతోష్ణము గలదిగా నుండవలెను. మరియు ఆగదిలో చాలమంది యెవరును ఉండగూడదు. ప్రసవించుస్త్రీకి అత్యంత బంధువురాలై తెలిసినదయిన దయార్ద్రహృదయముగలది ఒక్కతెమాత్రమె యుండవలెను. ఊరకచూడవచ్చుస్త్రీల నందరిని లోపలికి రానియ్యగూడదు. కష్టపుకానుపులనుగురించి సంభాషణ యెంతమాత్రమును చేయగూడదు. ప్రోత్సాహము కలిగించు మాటలు నెమ్మదిగా మధ్య మధ్య చెప్పుచుండవచ్చును. ఇక బిడ్డకనును అనునప్పుడు నిశ్శబ్దముగా నుండవలెను. ఏమయినను ఒకటిరెండుమాట లనునెడల 'అమ్మా! ఇక కష్టము లేదు. సుభముగాను సంతోషముతోను బిడ్డను కనెదవు' అని ఒక్కరు అనవలెను. తల్లి దగ్గరగా నుండవచ్చునుగాని తనకొమార్తె కష్టపడుచుండగా చూడలేకుండ తొందరపడునెడల ప్రసవించుస్త్రీకి ధైర్యముగా నుండదుగనుక అట్టితల్లి సమీపములో స్థలాంతరమం దుండుట మంచిది.

ప్రసవించుస్త్రీకి ఎవరిమాటయందు గౌరవప్రపత్తియుండునో వారు ఆమెకు ప్రోత్సాహము కలుగజేసెడు మాటలు అనగా సుఖప్రసవ మగుచున్నదనియు అట్టె సేపు కష్టపడవనియు సుఖముగానె యున్నదిగాని క్రమముతప్పినది యేమియు లేదనియు చెప్పుచుండుట ముఖ్యము. ఆసమయములో తెలివితక్కువ మంత్రసానులను అధికప్రసంగముచేయు స్త్రీలను లోపలికి రానియ్యకూడదు. కష్టపుకాన్పులమాటలు ఎవరును ఏమియు చెప్పగూడదు. ప్రసవించు స్త్రీకి ఎంతసంతోషము కలుగజేసిన నంతసుఖముగా ప్రసవించును.

దైవవశమున ప్రసవించుటలో నేమయినను క్రమముతప్పినయెడల వైద్యని యొక్క సహాయమును పుచ్చుకొని అతడు చెప్పినట్లు నడువవలెను. ఒకవేళ వైద్యుడు స్వయముగా చూడవలసిన విషయముగా తటస్థించినయెడల లేనిపోని సంకోచములు పెట్టుకొనక చూడనియ్యవలెను. లేనిపక్షమున ప్రాణభయము కలుగగలదు.

బ్రాందీ సిద్ధముగా నుంచుకొనవలెను. ప్రసవించునప్పుడు విశేషము రక్తస్రావమయినను, స్త్రీ అతి సొమ్మసిలిపోయినను అటువంటి సమయములలో వైద్య

దు బాగుగా ఆలోచించి యెంత యిప్పించవలెనో చెప్పవలెనుగాని తదితరులెవ్వరును స్వతంత్రించి యియ్యదగినది కాదు.

ప్రసవించునప్పుడు ఆస్త్రీకి అన్నము పెట్టుట అనుకూలము కాదు. చప్పని జావ యేమయినను ఇయ్యవచ్చును.

నొప్పులుపడు కాలములో తరుచుగా ఆల్పాచమనమునకును అవసరమైనయెడల బాహ్యమునకును వెళ్ళుచుండవలయును. అట్లు జరిగించనియెడల ప్రసవమునకు అనుకూలము కాదు సరేకద తరువాత చాల ప్రమాదము సంభవించును. అందు నిమిత్తమయి కూడ ఆగదిలో అత్యావశ్యకులు తప్ప మరెవరును ఉండగూడదని చెప్పియుంటిని. తరుచుగా లఘుశంకకు పోవుచుండుట మిగుల ముఖ్యమయిన అంశము గనుక మిక్కిలి జ్ఞప్తియుంచుకొన తగినదని నొక్కి చెప్పుచున్నాను.

ప్రసవించిన పిమ్మట నాలుగు జాములవరకును లఘుశంకకు పోవలెనన్నను రానియెడల వైద్యునితో ఆసంగతి చెప్పవలెను. లేనియెడల అది మిగుల ప్రమాదకరము.

శిశువు జన్మించగానే మెడను బొడ్డుతీగె మొదలయిన బంధముగాని, ముఖము మీదను నోరిమీదను ఏమయినను పొర లేక జిగురువంటిదిగాని, లేకుండ జాగ్రతగా చూచి తీసివేయవలెను. అట్టిదేమైన నున్నయెడల గొంతుకబిగియుట యూపిరి రాకుండుట సంభవించును.

శిశువు జన్మించగానే యేడువనియెడల తుంట్లమీద నెమ్మదిగా కొట్టవలెను. ప్రాణమే లేనట్టు కనబడినపక్షమునకు తుంట్లమీదను వీపుమీదను చురుకుగా కొట్టవలెను. ముక్కుదగ్గిర గుడ్డకాల్చి పొగవేయవలెను. ముఖముమీద చన్నీళ్ళు చల్లవలెను. తుంట్లమీద చరుచుటచేత ప్రాణము లేకుండ పుట్టినశిశువులు వేలకొలది బ్రతికినారు. ఏడ్చినయెడల ఇక భయము లేదు. బొడ్డుతీగెలో ధాతువు కనబడుచున్నంత వరకు దానిని కట్టగూడదు. శిశువుయొక్క చేతులు కాళ్ళు రొమ్ము వీపు వెచ్చని చేతితో రాయవలెను. బొడ్డుతీగెలో ధాతువు తగ్గిపోయినయెడల దానిని కట్టి కోసివేసి శిశువును వేడినీళ్ళలో ముంచవలెను. స్నానమునుంచి తీసినదే శిశువునకు యూపిరి రానియెడల మరియొక ఉపాయము చేయవలెను. ఏమనగా శిశువును బోరగిల పరుండపెట్టి వెంటనే నెమ్మదిగా ఒత్తిగిలచేయుచు మరల బోరగిలపడవేయుచు ఈలాగున ఒకనిముషములో పదునైదుపర్యాయములు చొప్పున చేసిచూడవలెను. ఊపిరివచ్చునట్లు చేయుటకు ఇంకొక ఉపాయముగలదు. అదేమనగా శిశువుయొక్క ముక్కురంధ్రములనుండి గాలిపోకుండ నొక్కిపట్టి శిశువునోటిలో ఊదగా ఊపిరికోశములు

గాలిపోసికొనును. దానిని కుడిచేతితో అదిమినయెడల ఆగాలి ఊపిరి విడిచినట్లు వలెనే పైకివచ్చును. ఇట్లు నిముషమునకు పదునైదుసార్లు చొప్పున చేసినయెడల శిశువునకు ఎక్కిళ్ళు వచ్చునట్టువచ్చి ఊపిరివచ్చును. ప్రాణము వచ్చువరకును బొడ్డుతీగెలో ధాతువున్నయెడల కట్టగూడదు. శిశువు ఏడువకయె అదికట్టినయెడల శిశువునకు చాల ప్రమాదము సంభవించును. పైని చెప్పబడిన నేయుపాయము వలనను శిశువునకు ప్రాణమురానియెడల కంఠమువరకును వేడినీళ్ళలో ముంచి కొంచెముసేపు ఉంచిచూడవలెను.

సాధారణముగా ఎనిమిదవ మాసములో అనగా నింక రెండు మాసములకు ప్రసవించవలసియుండగా పుట్టినయెడలను కొన్నిసమయములలో నెలలునిండినతరువాతను గర్భములోనే చనిపోయిన శిశువులు పుట్టుదురు. ఇట్లుపుట్టుట రాజసమై గర్భోత్పత్తి అయినది మొదలుకొని యోగనియమము చేయక సోమరులుగానుండు భాగ్యవంతుల స్త్రీలకు తటస్థమగును గాని గర్భిణులుగానుండి అన్నిపనులను చేసికొనుచుండు పేదవారికి గలుగదు.

బొడ్డుతీగె ఛేదించువిధ మెట్లనగా, నాలుగైదు గట్టిదారములు జతచేసి మూరెడుకులోపుగా పొడుగుండనిచ్చి రెండుకొనలును ముడివేసి అవి శిశువుయొక్క బొడ్డుఉండు చోటినుండి రెండు అంగుళముల యివతల గట్టిగా రెండుముళ్ళువేసి బొడ్డుతెగనట్లు బిగించి కట్టవలెను. ఆకట్టునకు ఇవతల మూడు అంగుళముల దూరములో మరియొక కట్టు అరీతిగానే కట్టి, యీరెండుకట్లమధ్యను జాగ్రతగా కోయవలెను. మనదేశములో దారమునకు జందెముపయోగింతురు. అది బాగుగనే యున్నది.

మావి దానంతట అది పడిపోనియ్యవలసినదేగాని దానిని వెలుపలికి బలవంతముగా మంత్రసాని తీయగూడదు. గర్భభాగమందు కుడిచేతితో కొంచెము అదిమిపట్టిన యెడల మావిపడిపోవుటకు సాధనమగును. అంతేకాని మావిపడవలెనని మంత్రసాని మరేయుపాయమును చేయగూడదు. ఒకగంటసేపటివరకును మావి పడనియెడలగాని విశేషముగా రక్తము ప్రవహించుచున్నయెడలగాని వెంటనే వైద్యుని సహాయము కోరవలెను. అటువంటి సమయములలో తమకు అన్నియు తెలియునని మంత్రసానులు సాహసించి చేయుపనులనుబట్టి విశేషరక్తస్రావమై ప్రాణమునకు ప్రమాదముకూడ తటస్థించునుగనుక మంత్రసానిని ఏమియు చేయనియ్యక వైద్యుని పిలిపించుకొనవలెను.

ప్రసవమయిన పిమ్మట విశ్రాంతి.— ప్రసవించిన తరువాత ఒకగంటసేపు ఆ

స్త్రీని నెమ్మదిగా పరుండనియ్యవలెను. మయిలగుడ్డలు మాత్రము తీసివేసి శుభ్రమయిన బట్టలువేసి అందుమీద ఒత్తిగిలి పరుండులాగున చేసి అక్కడ ఎవరును అల్లరి చేయకుండ నెమ్మదిగా నుండవలెను. అలాగున జరిగించనియెడలను ఆమెకు తొందర కలుగజేసినయెడలను మంచముమీద లేచి కూరుచున్నయెడలను గర్భమునుండి రక్తము విశేషముగా స్రవించును. ఒకటిరెండుగంటలయినపిమ్మట ఆమెను రెండవప్రక్కకు ఒత్తిగించవలెను. లేచి కూరుచుండనియ్యగూడదు. రెండవప్రక్కకు ఒత్తిగించుటలోనైనను ఆమెఅంతట ఆమె యెంతమాత్రము ప్రయత్నించకుండ జబ్బలు ఒకరును తుంట్లు ఒకరును పట్టుకొని బహుజాగ్రత్తతో నెమ్మదిగా ఒత్తిగించవలెను. ఆమె అంతట ఆమె కదలనైనను కదలగూడదు. ప్రసవించిన తరువాత చలి వణుకు కలిగినయెడల కంబళీ మొదలయునవి బాగుగా కప్పియుంచవలెను. చలిపోగానే కప్పిన బట్టలు తీసివేయవలెను. అట్లుంచినయెడల రక్తస్రావము సొమ్మసిలిపోవుట మొదలైనవి కలుగును. పడకబట్టలు ఏపూటకాపూట తీసివేసి శుభ్రమయినవి వేయుచునుండవలెను. మాసిన బట్టలవల్ల జ్వరమును మరికొన్ని జబ్బులును కలుగునుగాని మరేమియు కార్యములేదు. శుభ్రమైన ఉదకమును వస్త్రములును ఏజబ్బును పుట్టనియ్యవు.

దాహము.—ప్రసవించినవెంటనే వెచ్చనిపాలుఅనగా బాగుగా కాగి చల్లారుచున్న గోరువెచ్చని పాలు దాహమియ్యవచ్చును. అలాగున ఇచ్చినయెడల ఆమెకు నీరసము చేయకుండ కొంచెము బలము చేయును. వెచ్చనిగంజి పాలకంటె మంచిది. మనదేశములో శూద్రజాతివారి ప్రకారము పుచ్చుకొనుటగలదు. అందువలన వాండ్రకు జబ్బేమియు లేను సరికదా మతింతబలముకలిగియే యుందురు. బ్రాహ్మణులు మొదలయిన కొందఱు ప్రసవించిన స్త్రీకి నాలుగవదినము వరకును ఏమియు దాహమయినను ఇయ్యరు.

ప్రసవించిన తరువాత నడికట్టు.—గర్భముమీద చిన్నచిన్నరుమాళ్ళు రెండుగాని మూడుగాని ముక్కోణముగా మడతవేసి యుంచి వానిపైని గజమునర పొడుగును గర్భమును కప్పతగిన వెడల్పునుగల తెళ్ళసరినారగుడ్డ అయినను తెలుపుచేయని తెళ్ళసరి క్రొత్తగుడ్డ అయినను పైనిచెప్పిన రుమాళ్ళు పడిపోకుండ జాగ్రత్తగాను అనుకూలముగాను బిగించవలెను. వదులైనప్పుడెల్లను మరల బిగించుచుండవలెను. బిగించి వెనుక ముడివేయవలెను.

ప్రసవించినపిమ్మట ఈవిధమయిన నడికట్టు సౌఖ్యమును ఇచ్చుటయేకాక గర్భమును ఎప్పటివలె చేయుటకును రక్తస్రావమును ఆపివేయుటకును సాధనమై

యున్నది. ఈనడికట్టు కట్టుకొనని స్త్రీలు జానకడుపులు గలవారై కడుపు క్రిందికి వ్రేలాడగా మోయలేక శ్రమపడుచు అసహ్యముగా నుందురు.

ప్రసవగృహము.—ప్రసవించిన తరువాత ఆ స్త్రీ పరుండుగృహములో అగ్నిహోత్రము విశేషముగానుంచగూడదు. శీతకాలమైనయెడల శిశువుయొక్క మంచము క్రింద అనుకూలమైన వెచ్చనకొరకు చిన్నకుంపటితో నిప్పులుంచవచ్చును. మాతాశిశువులుండు గదిలో విశేషించి అగ్నిహోత్రము ఉంచుట, లోనికి గాలి యెంతమాత్రము రానియ్యకపోవుట, ప్రసవించిన స్త్రీతో మాటాడుటకు శిశువునుచూచుటకు అనేకులువచ్చి ఆమెకు తొందరకలుగజేయుట యీమూడును విశేషముగా దురభ్యాసములుగా నెంచవలెను. ఆగదిలో విశేషించి అగ్నిహోత్రము ఉంచి, లోపలికి వెలుపలనుండి మంచిగాలిని రానియ్యకపోయినయెడల లోపలిగాలి పాడైఅనగా అపరిశుద్ధమయి రోగములను పుట్టించును. ఈగ్రంథముయొక్క ప్రథమాధ్యాయమందు శుద్ధవాయువును గృహములలోనికి రప్పించుకొనుట అందుకొరకు కిటికీలు మొదలైనవి యుంచుకొనుట యీవిషయములను విరళముగా వ్రాసియుంటిని. శుద్ధవాయుప్రసారము ఇతరుల కెంత ఆవశ్యకమో ప్రసవించిన స్త్రీకిని శిశువునకును అంతకంటె నెక్కువ ఆవశ్యకమని యెంచవలెను. చలిగాలి రానియ్యగూడదుగాని గోడలకు పైభాగమందు కిటికీలవలె పరంజాగూళ్ళవంటివైనను ఉండుట శ్రేయము.

ప్రసవించిన స్త్రీతో నెవరును మాటాడుచు ఆమెకు తొందర కలుగచేయగూడదు. శిశువుకు నీళ్ళుపోసి తల్లిని పిల్లను శుభ్రవస్త్రములతో పరుండబెట్టిన తరువాత వారిసంరక్షణార్థమయి ఉండునొకరుతప్ప తక్కినవారందరు వెలుపలికి వెంటనే పోయి అక్కడ నిశ్శబ్దముగా నుండులాగున చేయవలెను. ప్రసవాయాసమునుబట్టి ఆమెకు మంచినిద్ర పట్టునుగనుక దానికి భంగముకలుగకుండ గదితలుపులు వేసి అక్కడ ఎవరును మాటాడక, ధ్వనిచేయక ఉండవలెను. ఆదినముననే గాక పది దినములవరకును ఆస్త్రీకి ఏవిధమయినతొందర యెవరివలనను కలుగనీయక విశ్రాంతిగానున్న యెడల ఆరోగ్యముగాను సౌఖ్యముగాను ఉండి వెనుకటిబలము చేరుకొనును. ప్రతివారును వచ్చుచు పోవుచు గవగవలాడుచు సంభాషించుచు సమ్మర్దము కలుగజేసినయెడలనే ప్రసవించిన స్త్రీకి జ్వరాదిబాధలు కలుగును. ఆమెకు బలము చేరునట్లు చేయు ఔషధములలో విశ్రాంతియే ప్రధానమయిన ఔషధమని నమ్మవలెను.

అల్పాచమనవిషయము.— ప్రసవించినవెంటనే అల్పాచమనము చేసికొనవలసి వచ్చినప్పుడు పరుండియే చేసికొనవలెనుగాని లేచికూరుచుండి చేసికొనగూ

డను. అట్టిసమయములో కూరుచుండినయెడల గర్భమునుండి విశేష రక్తస్రావము కలుగును. తగిన పట్టిపాత్ర మర్మస్థలమున కెదురుగా అత్యావశ్యకురాలుగాగాని దాసిగాగాని యున్న స్త్రీని పట్టుకొనుమని యెంతమాత్రము ప్రయత్నము లేకుండ అల్పాచమనమునకు రాగానే చిన్నపిల్లలు నిద్రపోవుచు చేసికొనువిధమున చేసికొనవలెను. ప్రసవించిన స్త్రీకి అల్పాచమనశంక కలిగినప్పుడు పైనిచెప్పిన విధముగా నివృత్తి చేసికొనవలసినదేగాని కొందరు మంత్రసానులు చెప్పెడు తెలివితక్కువ మాటలను బట్టి మానగూడదు. ప్రసవించినతరువాత అల్పాచమనమునకు పోవలెనని యున్నప్పటికిని సాధ్యము కానియెడల వైద్యుని పిలిపించుకొని అందుకు తగిన ఉపాయము చేయించుకొనవలెను. దీర్ఘప్రసవములలో అనగా చాలసేపు కష్టపడి కన్నకాన్పులలో ఇట్టిబాధ కలుగును. అటువంటి సమయములలో ప్రసవమగునప్పుడే జామునకొకసారి అల్పాచమనము చేసికొనుచున్నయెడల పిమ్మట నీబాధ అనగా అల్పాచమన నిరోధరూపమయిన బాధ కలుగనేరదు. ఈబాధకొక యుపాయము; మంచముమీదనే మోకాళ్ళమీదవంగి జబ్బలు మరియొకరు పట్టుకొనియున్న స్థితిలో మోకాళ్ళమధ్య వెడల్పుగా చేసిన వృన్మయపాత్ర యుంచి ప్రయత్నించినయెడల అల్పాచమనమగును.

విరేచనము.— ప్రసవమయిన పిమ్మట కొన్నిదినములవరకును మలబద్ధముగా నుండును. అట్లుండుట మంచిదే. అస్థికలో గర్భసమీపముననున్న అవయవములనగా మలకోశము మొదలగునవి పనిచేయక విశ్రాంతి పొందియుండుట గర్భమునకు మంచిది. గనుకనే అట్లు భగవన్నియామకము యున్నది. మూడవదినముననగాని అంతకు లోపుననేకాని విరేచనమగును. అయినయెడలసరే. కానియెడల నాల్గవదినమున దబ్బెత్తు లేనియెడల రెండుదబ్బులయెత్తు పరిశుద్ధమయిన ఆముదము ఈ గ్రంథములో ముందుచెప్పియున్నచొప్పున నియ్యవలయును. ఆముదముతప్ప మరే యౌషధ మిచ్చినను తల్లికిని పిల్లకునుకూడ ఆయాసము కలుగచేయును. ఆముదము లోపలికి పుచ్చుకొనుటకంటెను మంచి ఉపాయము ఎనీమా అను సాధనముతో గుదస్థానమునుండి వెచ్చనినీళ్ళు అర్ధసేరువరకు లోపలికి పోవుసాధనము జరిగిన నతిసులభముగాను నిరాయాసముగాను ఏవిధమయిన వికారమును జబ్బును లేకయే విరేచనమగును. ఇందువలన మలబద్ధము మరలమరల పుట్టదు. లోపలికి ఔషధము పుచ్చుకొని అవి అనేకజీర్ణాదికార్యములకు అభ్యంతరము కలుగజేయుచు మలకోశమువరకు వచ్చువరకును నిరీక్షించనక్కరలేకుండ ఎనీమా సాధనమువలన త్వరలో మలకోశము చక్కగా పరిశుద్ధమగును. [సశేషము] హం. రామారావు.

దాదాభాయి నౌరోజీ యమ్. పి. (౪౦౩-వ పుట శేషము.)

ప్రాముఖ్యత వహించిన స్వదేశ సంస్థానములలో దివానుగా నియమింపఁబడిన పారసీలలో నీయనయే మొదటివాఁడు. ఈయనను నియమించినప్పుడు బరోడా సంస్థానము మిగుల చిక్కులలో దగిలియుండెను. దేశపరిపాలనలో న్యాయమార్గము నవలంబించవలసినదనియును, పరిపాలనయు, పరిపాలకులును ప్రజలకొరకే యేర్పడిరిగాని ప్రజలు వానినిమిత్తము కాదనియు, ప్రజలక్షేమము నారయుటయే దొరతనముయొక్క ముఖ్యోద్దేశమనియు నారోజీగారి యభిప్రాయము. ఆసంవత్సరమునందు జరిగిన యంశములనుగూర్చి వ్రాయుటకిక్కడ చోటుచాలదు. వానినిగూర్చి తెలిసికొనవలెనన్న నారోజీగారు బరోడా పేరి గ్రంథముల విషయమయి వ్రాసిన యుత్తరప్రత్యుత్తరములు చదువవలెను. లార్డు నార్త్బ్రూకువంటి గవర్నర్ జనరలుగారు తగినంత హేతువులేనియెడల రెసిడెంటుగారిని తప్పించరు. అందులో రెసిడెంటును తగ్గించి స్వదేశస్థుని దివానుగా నేర్పరుచుట మిగుల నాశ్చర్యకరమయిన పనియైయున్నది. ౧౮౭౪వ సంవత్సరములో దాదాభాయిగారికి సర్ బార్టిల్ ఫ్రీరీగారు "బరోడాదేశము విషయమయి మీరు ఇంగ్లాండునకు బంపించిన సమాచారమును విని మిగుల సంతసిల్లితి. మీరుపూనిన పని మిగుల కష్టతరమయినను మీకు తప్పక జయము కలుగును. మీరు అధైర్యపడవద్దు." అని వ్రాసియున్నారు. మరుచటి సంవత్సరమునం దీప్రకారము వ్రాసిపంపిరి. "మీరుచేయఁబూనిన సంస్కారములు తుదముట్టనందుకు నాకును సర్ లూయీ సీకెఁబెర్రీ దొరవారికిని మిగుల విచారకరముగా నున్నది. మీప్రయత్నములు నెరవేరినయెడల బరోడాదేశము స్వదేశసంస్థానములలో మిగుల ఘనతకెక్కును. అయినను మీరు సాధ్యమగునంత వరకును పనిచేసినారన్న తృప్తి మీకు కలిగియుండవలెను. మీకంటె విశేషముగా పనిచేసినవా రెవరును లేరు." ౧౮౭౫వ సంవత్సరములో నారోజీగారు బొంబాయి నగరములోనున్న కాలములో నగరసభలో సాంఘికుఁడుగా నేర్పరుపఁబడి సుమారు సంవత్సరమువరకు పనిచేసెను. ఆయన చేసిన కార్యములకు సంఘమువారు వందనములొసర్చి ౧౮౭౬వ సంవత్సరము సెప్టెంబరు నెలలో నుద్యోగమును చాలించుకొన్నప్పుడు మిగుల విచారపడిరి. దొరతనమువారు కావలసిన యప్పటికంటె నేబదిలక్షల రూపాయలు మ్యునిసిపాలిటీవారిని అడుగుచున్నట్టును, దొరతనమువా రేర్పరిచిన ప్రకారము దినమునకు మనుష్యునకు పదునాలుగు గాలనులవరకేగాని పదునేడు గాలనుల యెదకము రాదనియును, మ్యునిసిపల్ చట్టములు వగైరాలు మార్చవలసి యున్నదనియు, ఆకాలములో నారోజీగారు విశేషముగా వాదించిరి. ౧౮౭౭వ సంవత్సరములో హిందూదేశపు మీదికి

మునుగూర్చి తూర్పు ఇండియాసంఘములో రెండు ఉపన్యాసములు చేసెను. ఆ విషయమయి యితరులుచేసిన వాదముల కుత్తరమొసగెను. స్వదేశస్థుల యుద్యోగమునుగూర్చి సర్ ఎర్ స్కిన్ పెర్రీగారితోను, యూరపియనుల జీతములు మొదలగు వానినిగూర్చి సర్ డేవిడ్ వెడ్డర్‌బరన్ గారితోను ౧౮౭౯-౮౦ సంవత్సరముల మధ్య నుత్తర ప్రత్యుత్తరములు జరిగెను. ౧౮౮౦వ సంవత్సరములో పంజాబు, హిందూదేశములయందలి పంటలనుగూర్చియు, ఆయాదేశములకు గల కొరతలను గూర్చియు, ఇండియాదేశము రాజ్యప్రతినిధిగారికి నుత్తరములువ్రాసెను. ఇండియా దేశపు బీదస్థితినిగూర్చియు, దొరతనమువారి రాజ్యపరిపాలనా తంత్రముల విషయమయి స్వదేశస్థుల యభిప్రాయములను గూర్చియు ౧౮౮౦వ సంవత్సరములో నేర్పరుపబడిన ద్రవ్యవిచారణ సంఘముయొక్క రిపోర్టునుగూర్చియుగూడ కొన్ని యుత్తరములు వ్రాసెను. ౧౮౭౮ మొదలు ౧౮౮౧వ సంవత్సరమువరకు హిందూదేశపు సంగతులను గురించి హైండ్ మెన్ దొరగారితో నుత్తరప్రత్యుత్తరములు జరిపెను.

౧౮౮౫వ సంవత్సరములో ఇంగ్లాండు జ్యూరీసంఘములో నొకసాంఘికుడుగాను, ౧౮౮౨వ సంవత్సరములో బొంబయి సర్వకళాశాలలో నొకసభికుడుగాను, ౧౮౮౩వ సంవత్సరములో గౌరవ న్యాయాధిపతిగాను నియమింపబడెను. బొంబయి నగరమును చేరినదిమొదలు హిందూదేశపు పత్రిక నొకదానిని స్థాపించెను. విద్యావిచారణ సంఘము బొంబయికి వచ్చినప్పుడు విద్యావిషయమయి నౌరోజీ గారు ఉపన్యసించిరి.

నౌరోజీగారిని ౧౮౮౫వ సంవత్సరములో బొంబయిశాసననిర్మాణసభలో నొకసాంఘికునిగా లార్డు రేగారు నియమించిరి. అప్పుడు హిందూదేశస్థులందరును మిగుల సంతసించిరి. ౧౮౮౫వ సంవత్సరములో బొంబయినగరములో జరిగిన దేశీయ మహాసభలో నౌరోజీగారు మిగుల పనిచేసినసంగతి అందరికిని తెలిసియేయున్నది. బ్రిటీషురాజ్యసభలో మెంబరుగా నుండుటకు ప్రయత్నించవలెనని యోచనగలిగి కొద్దికాలములోనే ఇంగ్లాండునకు బోయెను. అక్కడి స్నేహితుల సహాయమువలన నీయన క్యాండిడేటుగా నుండుటకు కొందరియ్యకొనిరి. ౧౮౮౬వ సంవత్సరము జూను నెల ౧౫వ తేదీ శుక్రవారమునాడు జరిగిన హోల్‌బోరన్ లిబరల్ సంఘము వారి మీటింగులో వారిపక్షమున పార్లమెంటులోఁ బనిచేయుటకు నౌరోజీగారు మిక్కిలి సమర్థులని సాంఘికులందరు నేకగ్రీవముగా నభిప్రాయపడిరి. నౌరోజీ గారు క్యాండిడేటుగా నుండుటకు సమ్మతించి ౧౯వ జూన్ తేదీని ఫిన్సబరీకవుంటీ లోని హోల్‌బోరన్ డివిజన్ యెలెక్టర్లకు నుపన్యసించెను. ౧౮౮౬వ సంవత్సరపు

ఎలెక్షనులలో ఇర్లాండు దేశపు రాజ్యపరిపాలననుగూర్చి విశేషముగా జరిగినచర్చలో ఇంగ్లాండు దేశస్థులందరును పలువిధములైన యభిప్రాయములను పడిరి. అప్పటిస్థితిననుసరించి నౌరోజీగారు తగినంత కృషి చేసి అనేక యుపన్యాసములు చేసిరిగాని తుదకు ఎలెక్షనులో తగినవోట్లు రాలేదు. ఆయనకు ౧౯౫౦ వోట్లును ఆయనకు ప్రతిపక్షియయిన కంసర్వేటివ్ మెంబరుకు ౩౬౫౧ వోట్లును వచ్చినందువలన నౌరోజీగారికి పరాజయము కలిగెనుకాని అప్పటి వార్తాపత్రికలన్నియును చదివిచూచినయెడల ఇంగ్లాండులో ననేకులకు నౌరోజీగారియందు మంచి యభిప్రాయము కలిగినట్లు స్పష్టపడును. ఫిన్సబరీ నివాసస్థులందరును విశేషముగా మార్పులకు నంగీకరించనివారగుటచేతను, దాదాభాయిగారి ప్రతిపక్షియయిన కర్నల్ డంకన్ గారు విశేషధనవంతుడును, గ్లాడ్‌స్టన్ గారి రాజ్యతంత్రమునకు వ్యతిరేకాభిప్రాయుడు నగుటచేతను, డకన్ గారు సాంఘికుడుగా నేర్పరుపఁబడెను. అట్టిస్థితిలో నౌరోజీగారికి ౧౯౫౦ వోట్లువరకు వచ్చినందుకు నందరును మిగుల ఆశ్చర్యపడిరి. హాల్‌బోరన్ ఎలెక్షను విషయమయి అప్పటి దివానుగారగు లార్డు సాలిస్‌బరీగారు ముచ్చటించునప్పుడు "కర్నల్ డన్‌కన్ గారి ప్రతికక్షి నల్లమనుష్యుఁడనియును, ఆంగ్లేయులకు జాతివైషమ్యములు మొదలగునవి లేకపోయినను వారిపక్షమున సంఘసభలో మాటాడుటకు నల్లమనుష్యుని కోరుకొనుట మిగుల ఆశ్చర్యకరమయిన పనియనియును" నౌరోజీగారిని హేళనచేసిరి. అందువిషయమయి ఇంగ్లాండులోని వార్తాపత్రికలన్నియు సాలిస్‌బరీగారిని ఏకగ్రీవముగా దూషించెను. ఈసంగతి జరిగినతరువాత నౌరోజీగారి పక్షమునఁ జేరినయాంగ్లేయులనేకులు గలరు. పూర్వము మనదేశమునకు గవర్నర్ జనరల్ గానుండి స్వదేశస్థులకు మిగుల నుపకారముచేసిన లార్డురిపన్ ప్రభువుగారు నౌరోజీగారికి మిగుల తోడ్పడిరి. ఆకాలమునందు లార్డు సాలిస్‌బరీగారి దూషణనుగూర్చి వ్యతిరేకముగా జరిగిన సంగతులు "లార్డుసాలిస్‌బరీగారి నల్లమనుష్యుఁడు" అను పుస్తకములో వ్రాయఁబడియున్నవి. గ్రంథబాహుళ్యమగునను భీతిచే నవియన్నియు నిందువ్రాయలేను. ఇంగ్లాండులో నున్నకాలములో టైమ్సు మొదలగు వార్తాపత్రికలకు నౌరోజీగారు తరుచవ్రాయుచుండిరి. ఆసంవత్సరము నవంబరునెలలో దాదాభాయిగారు తిరిగి స్వదేశమునకు వచ్చి కలకత్తాలో డిశంబరు నెలలో జరిగిన రెండవ దేశీయ మహాసభలో నధ్యక్షులుగా నేర్పరుపఁబడి కలకత్తా టౌనుహాలులో నాయన చేసిన యుపన్యాసము మిగుల శ్లాఘనీయమయినది. తరువాత ఇంగ్లాండునకు మరలిపోయి ౧౮౮౭ మొదలు ౧౮౯౨ సంవత్సరమువరకు నౌరోజీగారు స్వదేశమువిషయమయి

మిగుల పాటుపడుచుండెను. ౧౮౯౦వ సంవత్సరములో హిందూ దేశమునుండి డబ్లియు. సి. బానర్జీగారును, ఆర్. యన్. ముధోల్కర్ గారును, వి. యన్. జోషి గారును ప్రతినిధులుగా నింగ్లాండునకు బోయిరి. ఆసమయమునందు లార్డు క్రాసు గారి బిల్లువిషయమయి జరిగిన చర్చలలో నౌరోజీగారు విశేషముగా వాదించిరి. ఇంగ్లాండులో ౧౮౯౦ సంవత్సరము ఏప్రిల్ నెలలో హిందూదేశపు ప్రతినిధులను గౌరవించుటకు గొప్పసభ జరిగెను. అందులో సర్ విలియమ్ వెడ్డర్‌బర్న్ గారు అగ్రాసనాసీనులుగా నుండిరి. ఆసభలో నౌరోజీగారు గొప్పయుపన్యాసమును జేసిరి. ౧౮౯౦-౯౧ సంవత్సరములయందు నౌరోజీగా రీప్రకారము పాటుపడి ఇంగ్లాండులో ననేకులను స్నేహము చేసికొని గ్లాడ్‌స్టన్ గారి దయకుంగూడ పాత్రుం డయ్యెను. ఇటులుండగా ౧౮౯౨వ సంవత్సరము వేసవికాలములో జనరల్ ఎలెక్షనులు జరిగినప్పుడు తిరిగి సెంట్రల్ ఫిన్సుబరీకి క్యాండిడేటుగా నౌరోజీగారు నియమింపబడిరి. నౌరోజీగారి ప్రయత్నముల కనేకవిఘ్నములు తటస్థించినను దైవకృప చేతను స్వదేశస్థుల యాశీర్వాద బలముచేతను బ్రిటిషు రాజ్యపరిపాలనా సంఘ సభలో సెంట్రల్ ఫిన్సుబరీకి ప్రతినిధిగా నియమింపంబడెను. ఇంతలో లార్డుసాలిస్ బరీగారుద్యోగముచాలించుకొనంగా గ్లాడ్‌స్టన్ ప్రభువుగారు మంత్రిత్వమును కూడ వహించిరి. నౌరోజీగారికి ప్రతిపక్షికంటె మూడువోట్లు యెక్కువవచ్చినందున ప్రతికక్షివోట్లు తిరిగి తనిఖీచేయవలెనని అర్జీయిచ్చెను. ఆచిక్కులలోం దగిలియుం డుటచే నౌరోజీగారు గడచిన డిశెంబరునెలలో అలహాబాదులో జరిగిన దేశీయ మహాసభకు నగ్రాసనాధిపతులుగా నుండుటకు వీలులేకపోయినది. సర్వేశ్వరుని కటాక్షముచేం బ్రతిపక్షిగారు వారియర్జీని తగ్గించుకొనిరి కావున నౌరోజీగారు పార్లమెంటులో మెంబరుగా ఖాయపడిరి. ఆయన వర్తమానమందు హిందూదేశము కొరకు మిగుల పాటుపడుచున్నారు. ఇట్టి మహోపకారికి దీర్ఘాయుర్దాయ మొసంగి, ఆయన చేయు కార్యములు నిర్విఘ్నములుగాం గొనసాగించుటకు సర్వేశ్వరు ననవరతము ప్రార్థించుచున్నాము.

[సశేషము.] అవంట సుందరరామయ్య.

చింతామణి బహుమానములు.

గతపత్రికయందుఁ బ్రకటింపఁబడిన చింతామణి బహుమానముల నిమిత్తమయి ప్రయత్నించువారు వ్రాయవలసిన వచనప్రబంధము లెట్లుండవలయునో తెలుపవలసినదని మమ్మనేకు లడుగుచున్నందున వారికి మార్గప్రదర్శకములుగా నుండుటకయి కొన్నిసంగతుల నిందు వ్రాయుచున్నాము. ప్రబంధమనఁగా కల్పితమయినకథ. ఆకథను పురాణేతిహాసములనుండి గాని, చరిత్రములనుండి గాని గైకొని కథాసారస్యమున కనుకూలముగా నుండునట్లుగున దానికి నూతనాంశములను జేర్చి పెంచి వ్రాయవచ్చును; లేదా కవి మొదటినుండి కడవఱకును స్వబుద్ధిచేతనే నూతనకథను కల్పించియైనను వ్రాయవచ్చును. కథాంశము వ్రాయువారి బుద్ధివిశేషము ననుసరించి యుండునుగాన దానినిగుఱించి విధులు చెప్పుట యనావశ్యకమేయైనను, కథ పూర్ణముగా కల్పితమయినను గొంతవఱ కితరగ్రంథములనుండి గ్రహింపఁబడినదైనను చమత్కారముగానుండి చదువువారికి హృద్యముగా నుండవలెనని చెప్పుట యనావశ్యకము కాదు. శృంగారమో వీరమో రౌద్రమో యొకరసమును ప్రధానముగాఁ జేసికొని వివిధరససంయుతముగ నుండునట్లుగా నియాయారసమును బోషించుటకయి వివిధకష్టసుఖములను ప్రయత్నములను కార్యవిఘాతములను కార్యసాఫల్యములను మధ్యమధ్య సందర్భోచితముగాఁ దీసికొనివచ్చుచు కథయంతయు నొక్కని చరిత్రమువలెనుండునట్లు వ్రాయవలెను. కథయందువచ్చు పాత్రములలో నొకపురుషుని సన్మార్గునిగాఁ జెప్పెడుపక్షమున వానివర్తనమును తదనుగుణముగానే యంతకంతకు వికసింపఁజేసి ధర్మమార్గానుసరణమునిమిత్తమయి కష్టములకోర్చుట ధర్మమార్గము తొలఁగవలసివచ్చునని పరితాపపడుట సత్కార్యమునకు వచ్చు విఘ్నములను ధైర్యోత్సాహములతో వారింపఁ బాటుపడుట మొదలయిన సంగతులను బలపఱచి వ్రాయవలెను. కథలోని యింకొక పాత్రమును దుష్టునిగాఁ జెప్పెడుపక్షమున వానిదుష్ప్రవర్తనమును సహితము క్రమక్రమముగా విస్తరింపఁజేసి మొట్టమొదట మనస్సులో దుశ్చింత పుట్టినప్పుడు పాపమునకు భయపడి వెనుకతీసి రాగద్వేషాదుల ప్రేరణముచేత నకార్యమునకులోఁబడుట తరువాతఁ గొంతపశ్చాత్తాపపడినను దినదినక్రమమున కఠినుఁడయి యకార్యకరణమునకు సందేహింపకుండుట మోసము మొదలయిన దుష్కార్యముల వలన మొదటఁ గొంతకాలము కార్యసిద్ధి యగునట్లు కనఁబడినను కడపట కృషియంతయు నిష్ఫలమయి ధర్మమునకే విజయము కలుగుట మొదలయిన సంగతులను బలపఱచి వ్రాయవలెను. ఈప్రకారముగానే యొకపాత్రమును శూరునిగాను

ధీరునిగానో కాముకునిగానో విరాగినిగానో యెట్లు చెప్పినను తత్తద్రసోచితముగా వానిగుణముల నంతకంతకు విస్తరింపఁజేసి స్వభావము ననుసరించి వర్ణించవలెను. మధ్య మధ్య నెన్ని పాత్రములు వచ్చుచున్నను కథ కంతకును ముఖ్యనాయకుఁ డొకఁడుండవలెను; నాయకునితోడిపాటుగా నొక కథానాయికయు నుండవచ్చును. ఈ వచన ప్రబంధములయందు కథ కేవలకల్పితమైనను స్వభావవిరుద్ధముగానుండక నిజముగా జరగుచున్న చరిత్రమువలెనుండి చదువువారికి హృదయాహ్లాదకరముగా నుండవలెను. కథలో సందర్భోచితముగా జనుల యాచారవ్యవహారములను కార్యములు జరగిన స్థలములు మొదలయిన వానిని వర్ణించవలసినప్పు డావర్ణనలను అసంభావ్యములుగా నుండునట్లు చేయక నైసర్గికముగాను వినోదకరముగాను జేయవలెను. కథయందు రసోచితముగా శృంగారవర్ణనము చేయవచ్చినను మన కావ్యములయందున్న రీతిగా కుచకచ సంభోగాది వర్ణనలు చేయఁగూడదు. కథ చమత్కారముగా నుండవలసినను నీతిబాహ్యముగా నుండఁగూడదు; మొత్తముమీఁద కథయొక్క ఫలితార్థమంతయు నేదో యొకనీతిని బోధించునదిగా నుండవలెను. కవి హాస్య వచనములు మొదలయినవానిచేత వాక్చమత్కృతిని జూపవలసినను స్త్రీలు చదువఁగూడని మృదుత్వము తప్పిన మోటుమాటలుగాని యంశములుగాని యుపయోగింపఁగూడదు. ఒక్కటేపాటగా కథనంతను ప్రథమపురుషమునందే వ్రాయక నాటకములయందు పాత్రము లొండొరులతో మాటాడుకొనునట్లు నడుమనడుమ సంభాషణములను బెట్టుచు వచ్చిన బాగుగనుండును. సంభాషణములను జేయువారియొక్క కులాచారములనుబట్టి జాతీయముగా వారిసంభాషణలను గ్రామ్యపదములలో నుంచవచ్చును. సంభాషణములుగాక మిగిలిన కథాంశమునందు సహితము సాధ్యమైనంతవఱకు కేవల గ్రాంథికపదములను దీర్ఘసమాసములను విడిచి మృదుమధుర పదములతో సులభ శైలినే యుపయోగించవలెను. చదువువారికి హృదయరంజకముగా నుండుటకయి తగినస్థలములయం దర్థాలంకారములను శబ్దాలంకారములను గూర్చుట యావశ్యకమేయయినను, అలంకారములనిమిత్తమయి రసమునకుఁగాని పదలాలిత్యమునకుఁగాని భావగౌరవమునకుఁగాని యెంతమాత్రమును భంగము కలుగనియ్యఁగూడదు.

ఇటువంటి వచనప్రబంధములను పశ్చిమఖండవాసులు విశేషముగా వృద్ధిచేసిరేకాని మనవా రీవిషయమున నంతగా కృషిచేయలేదు. ఆదేశమునందు సహితము మొట్టమొదట నీపుస్తకములు కథలమూలముననే యారంభమయి యంతకంతకు స్వాభావికమయిన యిప్పటిప్రబంధరూపమున వృద్ధిపొందినవి. మనదేశమునందలి పంచతంత్రము, హితోపదేశము, హంసవింశతి, శుకసప్తతి మొదలయిన కథ లాదే

శమునందు మొట్టమొదట పుట్టినకథలవంటివే. కొంతకాల మయినతరువాత మన దేశమునం దాకథలు సంస్కృతమున దశకుమారచరిత్రము మొదలైనవిగాను తెనుఁగున షోడశకుమారచరిత్రము మొదలయినవిగాను గొంతవఱకు వృద్ధినొందెనుగాని యావృద్ధి క్రమక్రమముగా రాక యంతటితో నిలిచిపోయినది. ఇంగ్లీషువారు వ్రాసిన గ్రంథములనుజూచి యిప్పటిమనవారు వచనప్రబంధములను వ్రాయనారంభించినారు గాని యింకను మనభాషలో నుండవలసినన్ని పుస్తకములు పుట్టలేదు. రాజశేఖర చరిత్రము, సత్యరాజాపూర్వదేశయాత్రలు, సత్యవతీచరిత్రము, సత్యసంజీవని మొదలయిన పుస్తకములీతరగతిలోఁ జేరినవి. ఇంగ్లీషుభాషా పరిశ్రమము లేక యిటువంటి వచనప్రబంధములను రచియింపఁదలఁచుకొన్నవారు కొంతవఱకు పయిపుస్తకములను దమకు మార్గప్రదర్శకములనుగాఁ జేసికొనవచ్చును. మనభాషయం దిటువంటినూతన ప్రబంధములను తన్మూలమున భాషనువృద్ధి చేయుటయే యీ చింతామణిబహుమానముల యుద్దేశము. ఇప్పు డుద్దేశింపఁబడిన పుస్తకములు సామాన్యమయిన వ్రాఁతలో నూఱు పుటలున్న పక్షమున, ముద్రింపఁబడినప్పు డేఁబదిపుటలలో నిముడవచ్చును.

ACKNOWLEDGMENT.

మ-రా-శ్రీ.		రు. అ.పై.
,,	కె. కుప్పస్వామి అయ్యరుగారు, చెన్నపురి.	౨- ౬-౦
,,	ఆర్. ఏ. శ్రీనివాస అయ్యంగారు, నర్సాపురము.	౩- ౦-౦
,,	Revd. W. M. Chamberlane. Madanapalli.	3- 0-0
,,	పి. భీమారావుగారు, బల్లారి.	౩- ౨-౦
,,	బలుసు పట్టాభిరామయ్యగారు, కపిలేశ్వరపురము.	౩- ౦-౦
,,	యస్. పి. సన్యాసయ్యనాయుడుగారు, హైదరబాద్.	౩- ౦-౦
,,	ఓ. వి. నంజుండయ్యర్ గారు, డి. మునసబు, వంగోలు.	౩- ౦-౦
,,	సి. యస్. రంగస్వామి అయ్యర్ గారు, తిరుపపోలూరు.	౨- ౦-౦
,,	డి. కృష్ణయ్యగారు, చెన్నపురి.	౩- ౦-౦
	మేజరు రీడింగురూము లైబ్రరీ, వంగోలు.	౩- ౦-౦
	Gustav Oppert Esq. Madras.	3- 0-0
,,	తాయి రామారావునాయుడుగారు, భద్రాచలము.	౩- ౦-౦
,,	గాడేపల్లి సుబ్బయ్యగారు, పోలవరము.	౩- ౦-౦

„	ఏ. కృష్ణమాచార్యులుగారు, తహశ్శీలుదారు, పినుకొండ.	౩- ౦-౦
„	బి. రామప్పగారు, బెంగుళూరు.	౨- ౦-౦
„	డి. పెద్దబసివిరెడ్డిగారు, బి. యే. అనంతపురము.	౩- ౦-౦
„	శ్రీ రావు చెల్లయ్యమ్మ జమీందారుగారు, పిఠాపురం.	౩- ౦-౦
„	శ్రీ రాజా పార్థసారథి అప్పారావు బహద్దరుగారు, శనివారపుపేట.	౩- ౦-౦
„	ఆవంట లక్ష్మీపతిగారు, రాజమండ్రి.	౧- ౦-౦
„	యమ్. రామకృష్ణయ్యగారు, చెన్నపురి.	౨- ౨-౦
„	టి. వ్యాక్‍స్టాపరడ్ ఎస్క్వైయర్. ధవళేశ్వరము.	౩- ౦-౦
„	మోతే వేంకటస్వామిగారు, ఏలూరు.	౩- ౦-౦
„	వేలూరు వసంతరావుగారు, బెంగుళూరు.	౨- ౬-౦
„	టి. రామచంద్రసెట్టిగారు, చెన్నపురి.	౨- ౬-౦
„	చుండూరి సుబ్బారాయుడుగారు, ఏలూరు.	౩- ౦-౦
„	పెమ్మరాజు వెంకయ్యగారు, అత్తిలి.	౩- ౦-౦
„	ఇ. వేంకటరామశర్మగారు, బి. ఏ. బి. యల్. చెన్నపురి.	౫- ౮-౦
„	ఆర్. శ్రీరామశాస్త్రిగారు, చెన్నపురి.	౩- ౦-౦
„	పి. విజయరంగనాయుడుగారు, చెన్నపురి.	౨- ౭-౦
„	వేణుతురుమిల్లి చిన్నతమ్మిరాజుగారు, కొరప్రోలు.	౩- ౨-౦
„	భమిడిపాటి సూర్యనారాయణగారు, ఉరట్ల.	౩- ౦-౦
„	కానుకుర్తి వెంకటకృష్ణారావుగారు, విజయనగరము.	౩- ౦-౦
„	పి. పానకాలరావుపంతులుగారు, కాకినాడ.	౩- ౦-౦
„	జయంతి రామయ్యగారు, బి. ఏ. బి. యల్. విశాఖపట్టణము.	౩- ౦-౦
„	నడింపల్లి భావరాజుగారు, అల్లవరము.	౬- ౦-౦
„	అల్లూరి అచ్యుతరామరాజుగారు, అప్పనపల్లి.	౩- ౦-౦
„	ఏ. వి. జగ్గారావుగారు, విశాఖపట్టణము.	౩- ౦-౦
„	వారణాసి సూర్యనారాయణగారు, బళ్ళారి.	౩- ౦-౦
„	సబు అసిస్టెంటు ఇన్‍స్పెక్టరు ఆఫ్ గవర్న్‍మెంటు గరల్ సుస్కూల్సు నార్తు రేంజి, మసూలిపట్టణము.	౩౩- ౮-౦
„	హెచ్. వి. నంజుండయ్యర్ గారు, సబ్ జడ్జి, బెంగుళూరు.	౩- ౦-౦
„	బి. పోతయ్యగారు దొమ్మగూడెము.	౩- ౦-౦